


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 64 | కర్నూలు | శుక్రవారం 28 మార్చి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# జగన్ నిర్లక్ష్యం వల్ల పోలవరం ఆలస్యం

## నిర్వాసితులతో చంద్రబాబు సమావేశం

## ప్రాజెక్ట్ పనులపై ఏరియల్ సర్వే



పోలవరం,మార్చి27(శ్రీచక్ర) ): గత జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పోలవరం నిర్మాణంలో తీవ్ర జాప్యం జరిగిందని సిఎం చంద్రబాబు అన్నారు. 2019లో తిరిగి టిడిపి అధికారంలోకి వచ్చివుంటే ఈ పాటికి ప్రాజెక్ట్ పూర్తయ్యేదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంకి ఏపీ సీఎం చంద్రబాబు చేరుకుని ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టు పనులను పరిశీలించారు. అనంతరం పోలవరం నిర్వాసితులతో ఏర్పాటు- చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో 33సార్లు పోలవరం వచ్చి ప్రాజెక్టు పూర్తి చేయడం, పునరావాస కల్పనపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. కానీ, పోలవరం నిర్వాసితులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. నిర్వాసితులకు రూ. 10 లక్షలు ఇస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చి మాట తప్పింది.. టీడీపీ ప్రభుత్వం కొనసాగివుంటే 2020 కంతా పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేది.. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం కూడా పెరిగింది.. పోలవరం కోసం తెలంగాణలో ఉన్న 7 మండలాలను ఏపీలో విలీనం చేశామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత జగన్ పాలనలో డయాఫ్రమ్ వాల్ కొట్టుకు పోయింది.. జగన్ సర్కార్ నిర్లక్షయం వల్ల వందల కోట్ల ప్రజాధానం వృధా అయిందని సీఎం చంద్రబాబు ఆరోపించారు. అలాగే, గత ప్రభుత్వంలో పోలవరానికి వచ్చిన డబ్బులు దారి మళ్లించారు.. దాని వల్ల నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇక, ప్రాజెక్ట్ కోసం భూములు ఇచ్చి అనేక ఇబ్బందులు పడ్డారు.. 2027నాటికి పూర్తి స్థాయిలో పునరావాసం కల్పించడమే లక్ష్యంగా పెట్టు-కున్నాం.. పునరావాసం పూర్తయ్యాకనే.. ప్రాజెక్టు నీళ్లు వదిలి పెడతాం.. నిర్వాసితుల ఆదాయం పెరిగే మార్గాలను కూడా కల్పిస్తామన్నారు. నిర్వాసితులు ఇతరుల మాటలు విని మోసపోవద్దు అని సూచించారు. అన్ని డాక్యుమెంట్లు- సరిగ్గా ఉంటేనే కేంద్రం పునరావాసం నిధులు ఇస్తుంది.. దళారులు, మధ్యవర్తులు, దొంగలు లేకుండా నిర్వాసితుల ఖాతాల్లో డబ్బులు వేసిన ఘనత ఎన్డీయే ప్రభుత్వానికి దక్కుతుందని చంద్రబాబు వెల్లడించారు. పోలవరం వ్యూ పాయింట్ నుంచి ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని సైతం పరిశీలించారు. ఇక, ఈ సందర్భంగా పోలవరం నిర్వాసితులతో ఏర్పాటు- చేసిన సమావేశానికి ఆయన హాజరు అయ్యారు. గత కొన్నేళ్లగా ఎదురైన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబుకి పోలవరం నిర్వాసితులు వివరించారు.అయితే, వరదల సమయంలో ఇల్లు ఖాళీ చేసిన వారిని నాన్ రెసిడెంట్ గా చూపించి పరిహారం ఇవ్వలేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి పోలవరం నిర్వాసితులు తెలియజేశారు. గత ప్రభుత్వ హయంలో నిర్వాసితులను తెలంగాణలో కలపాలని రోడ్డెక్కినట్టు గుర్తు చేశారు. తమను ఈ ప్రభుత్వమైన అదుకోవాలని వారు కోరారు.

# దర్శకుడు రమేష్ సోదరి మృతి

## సంతాపం తెలిపిన డిప్యూటీ సీఎం పవన్

అమరావతి, మార్చి27((శ్రీచక్ర) ): టాలీవుడ్ దర్శకుడు మెహర్ రమేష్ ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. అతడి సోదరి మాదాసు సత్యవతి గురువారం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచింది. దీంతో టాలీవుడ్ ప్రముఖులు ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా సత్యవతి మృతిపట్ల తన సంతాపాన్ని తెలియజేశారు. సత్యవతి మరణ వార్త తనను ఎంతగానో కలచివేసిందని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. దర్శకుడు మెహర్ రమేశ్ సోదరి మాదాసు సత్యవతి హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారని తెలిసి ఎంతో బాధపడ్డాను. సత్యవతి ఆత్మకు శాంతి కలగాలని




దేవుణ్ణి కోరుకుంటున్నాను. వారి కుటుంబం విజయవాడలోని మాచవరం ప్రాంతంలో నివసించేది. చదువుకునే రోజుల్లో వేసవి సెలవులు వచ్చినప్పుడు వారి ఇంటికి వెళ్లేవాళ్లం. రమేష్, సత్యవతి కుటుంబంలోని ఇతర సభ్యులతో కలిసి ఎంతో ఆనందంగా సమయం గడిపిన జ్ఞాపకాలు ఉన్నాయి. సత్యవతి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను.

# ముగిసిన రెండ్రోజుల కలెక్టర్ల సదస్సు

## క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కార బాధ్యత

అమరావతి,మార్చి27(శ్రీచక్ర) : రెండ్రోజుల కెలక్టర్ల సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వేసవి మంచినీటి ఎద్దడి సహా అనేక నిర్ణయాలు తీసుకున్నారు. కలెక్టర్లు ప్రధానంగా క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సిఎం చంద్రబాబు సూచించారు. విధానపర నిర్ణయాలను పక్కన పెట్టి సాధారణ సమస్యల విషయంలో తోణ చర్యలకు ఉపక్రమించాలని వారికి దిశానిర్దేశం చేశారు. అదే సమయంలో ఆదాయం పెంచే విషయాలపైనా వారికి లక్ష్యాలను ఇధించారు. ఖజానాను నింపే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లపైన పెడుతోంది. కలెక్టర్ల సదస్సు రెండోరోజైన బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ అంశంపైనే ప్రధానంగా దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్లు కూడా తమ జిల్లాల్లో ఆదాయ సముపార్జనకు ఉన్న అవకాశాలను, తీసుకునే చర్యలను వివరించారు. మొండి బకాయిల వసూళ్లలో అవసరమైతే కలెక్టర్లు సంబంధిత శాఖలకు సహకరించాలని, ఈ విషయంలో కఠింసగా వ్యవహరించాలని సిఎం సూచించినట్లు తెలిపింది. గనులకు అనుమతులు, నిబంధనలను అతిక్రమించి తవ్వకాలు జరుపుతుండడం, ఇసుక తవ్వకాల్లో డీసిల్టేషన్ విధానం వంటి వాటిని కూడా సక్రమంగా అమలు చేసి ఆదాయానికి గండి పడకుండా చూడాలని భావిస్తున్నారు. ఆదాయానికి ఏఐ జిల్లాల్లో ఆదాయం తగ్గకుండా చూసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సు వినియోగించుకునే అంశం కూడా చర్చకు వచ్చింది. ఎక్కడ నుంచి ఎంత ఆదాయం రావాల్సి ఉంటుంది, ఎంత వస్తోందన్నది కూడా ఏఐ సహకారంతో గుర్తించవచ్చునని, అందుకే ఈ విధానంపైనా దృష్టి సారించాలని దిశానిర్దేశర చేసినట్లు- తెలిసింది. అదే విధంగా వృత్తి పన్నును పెంచాలన్న ప్రతి పాదనల నేపథ్యంలో జిల్లాలలో కూడా దీనిపై దృష్టి సారించాలని చెప్పినట్లు సమాచారం. ఆస్తి పన్ను వసూళ్లను కూడా సీరియస్ గా తీసుకోవాలని, అవసరమైతే చర్యలకు ఉపక్రమిం చాలని కూడా కలెక్టర్లకు సిఎం సూచించినట్లు తెలిసింది. వ్యాపార, వాణిజ్య సంస్థలు, వ్యక్తుల నుంచి జిఎస్టి బకాయిలు పెరుగుతున్నాయని, వాటిని పూర్తిగా వసూలు చేసేందుకు కూడా సహకరించాలని కోరారు. జిల్లాలో పలు హోటళు రెస్టారెంట్లు రిజిస్ట్రేషన్ కూడా చేసుకోకుండా నడుస్తున్నాయని, వాటిని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకునేలా చూడాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఏడాదిలోగా ఈ దిశలో చర్యలు తీసుకుంటామని పలువురు కలెక్టర్లు హామీ ఇచ్చారు. గనులకు సంబంధించి కూడా దృష్టి పెట్టాలని నిర్ణయించారు.

# ఆ ఒక్క మెసేజ్‌తో రంగంలోకి దిగిన మంత్రి నారా లోకేష్



గుంటూరు జిల్లా: (శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ మరోసారి మానవత్వం చాటుకున్నారు. సోషల్ మీడియాలో తన దృష్టికి వచ్చిన సమస్యలపై వేగంగా స్పందిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సాయం చేస్తున్నారు. లోకేష్ సేవాగుణంపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా.. లోకేశ్ క్షణాల్లో స్పందించడంతో ఒకరికి అవయవ దానం, మరొకరికి ప్రాణదానం జరుగనుంది. గుంటూరులోని రమేష్ ఆస్పత్రిలో తీవ్ర అనారోగ్యంతో చేరిన చెరుకూరి సుష్మ బ్రెయిన్ డెడ్‌కు గురి అయ్యారు. దీంతో సుష్మ కుటుంబ సభ్యులు ఆమె అవయవాలను దానం చేయడానికి నిర్ణయించుకున్నారు. సుష్మ అవయవదానంతో తిరుపతిలో మరొకరికి ప్రాణదానం జరుగనుంది.సుష్మ గుండెను తిరుపతిలోని మరొకరికి అమర్చనున్నారు. గుంటూరు నుంచి తిరుపతికి గుండెను తరలించడానికి సొంత ఖర్చులతో మంత్రి లోకేశ్ ప్రత్యేక విమానం ఏర్పాటు చేశారు. ఇవాళ(గురువారం) రాత్రి 7 గంటలకు గ్రీన్ ఛానెల్ ద్వారా గుండెను గుంటూరు రమేష్ ఆస్పత్రి సిబ్బంది తిరుపతికి తరలించనున్నారు. దీంతో గుండె మార్పిడి విజయవంతం చేయడానికి వైద్యులు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నారు. సకాలంలో స్పందించిన మంత్రి నారా లోకేశ్‌కు సుష్మ కుటుంబ సభ్యులు, రమేశ్ హాస్పిటల్స్ వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# వల్లభనేని వంశీకి బిగ్ షాక్.. కోర్టు కీలక నిర్ణయం..

విజయవాడ, మార్చి 27: వైసీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సెషన్స్ కోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. వంశీ బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో బెయిల్ కోరుతూ విజయవాడ 12 అదరపు



డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టులో వంశీ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను పరిశీలించిన న్యాయస్థానం.. డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది ధర్మాసనం. గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ ఏ71గా ఉన్నారు. ఇక సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులోనూ వంశీ ముద్దాయిగా ఉన్నారు. ఈ కేసుల్లో వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బెయిల్ కోరుతూ కోర్టులను ఆశ్రయిస్తున్నప్పటికీ.. ప్రతిసారి ఎదురుదెబ్బే తగులుతుంది.

# వైసీపీ హయాంలో బడా స్కాం.. మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్

కృష్ణా: నాటుసారా రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు 2016లో తొలిసారిగా నవోదయం కార్యక్రమాన్ని ప్రారంభించామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా కృష్ణాజిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత శాఖాధికారులతో ఇవాళ(గురువారం) మంత్రి కొల్లు రవీంద్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ.. ఆరు నెలల్లో నాటుసారాను పూర్తిగా నిర్మూలించాలన్న ఉద్దేశంతో నవోదయం 2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మే 1వ తేదీ నాటికి రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారుగత జగన్ ప్రభుత్వంలో కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలను హరించారని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అవినీతిమయమైన ఎక్సైజ్ శాఖను ప్రక్షాళన చేస్తున్నామని చెప్పారు. మద్యం కుంభకోణంలో పాత్రధారులు, సూత్రధారులను గుర్తించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏపీలో మద్యం ఢిల్లీలో కన్నా ఏపీలోనే మద్యం స్కాం ఎక్కువ అని టీడీపీ ఎంపీ శ్రీ కృష్ణదేవరాయలు పార్లమెంటులో చెప్పారని మంత్రి కొల్లు రవీంద్ర గుర్తుచేశారు.

# ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం గుడ్‌న్యూస్.. ఆ నిధులు విడుదల

అమరావతి: (శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ స్కీమ్ 2.0 క్రింద ఏపీలోని సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ.97.52 కోట్ల నిధులు విడుదల చేసింది. ఈ మేరకు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ గురువారం నాడు ఓ ప్రకటన విడుదల చేశారు. త్వరలోనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో సూర్యలంక బీచ్ రూపురేఖలు మారుస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఇటీవల న్యూఢిల్లీ పర్యటనలో కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిసి సూర్యలంక బీచ్‌కు నిధులు ఇవ్వమని మంత్రి కందుల దుర్గేష్ కోరారు.




సరికొత్త హంగులతో సూర్యలంక ప్రాజెక్టు: మంత్రి కందుల దుర్గేష్

ఇప్పటికే సూర్యలంక బీచ్ అభివృద్ధి కోసం, పర్యాటకుల స్వర్గధామంగా తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రణాళికలతో కూడిన ప్రతిపాదనలు కేంద్రానికి మంత్రి కందుల దుర్గేష్ పంపించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకొని నిధులు మంజూరు చేసినందుకు కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు మంత్రి కందుల దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే సూర్యలంక ప్రాజెక్టు పట్టాలెక్కనుందని, సరికొత్త హంగులతో పర్యాటకులకు దర్శనమివ్వబోతుందని తెలిపారు. సూర్యలంక బీచ్‌లో మౌలిక వసతులు కల్పించి పరిశుభ్ర బీచ్‌గా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. రాష్ట్ర పర్యాటకాభివృద్ధిని ప్రోత్సహిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కడప జడ్‌పి చైర్మన్‌గా రామగోవిందురెడ్డి

## ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కలెక్టర్ ప్రకటన

## వెంటనే ప్రమాణ స్వీకారం చేయించిన కలెక్టర్

కడప,మార్చి27((శ్రీచక్ర) : కడప జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ గా బి.మఠం మండలానికి చెందిన జడ్పిటిసి ముత్యాల రామగోవిందు రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జడ్పీ చైర్మన్ ఎన్నికకు జెడ్పీ హాలులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికారిగా కలెక్టర్ శ్రీధర్ వ్యవహరించారు. చైర్మన్ పదవికి ఒక్క నామినేషన్ మాత్రమే రావడంతో జడ్పీ చైర్మన్‌గా రామగోవిందరెడ్డిని ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీధర్ ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నికై- చైర్మన్ కు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, రామచంద్రారెడ్డి, గోవింద్ రెడ్డి, ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి, డాక్టర్ సుధా, మాజీ ఎమ్మెల్యే రవీంద్రారెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, జెడ్పి సీఈఓ ఓబులమ్మ, జడ్పిటిసిలు చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై ఉంచిన బాధ్య తలను సక్రమంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ చైర్మన్ పదవికి నామినేషన్ ఒకటి మాత్రమే రావడంతో ఏకగ్రీ వంగా ఎన్నికైనట్లు ప్రకటిం చామన్నారు. చైర్మన్ అభ్యర్థిని ఇద్దరు జెడ్పిటిసిలు బయపు రెడ్డి, ప్రసాద్ ప్రతిపాదించారని తెలిపారు. చైర్మన్ పదవికి మరొక ప్రతిపాదన అందలేదని చెప్పారు. కోరం పూర్తిగా ఉందని పేర్కొన్నారు. వైయస్సార్ కడప ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ గా రామ గోవిం దు రెడ్డిని ఎన్ని-కై-నట్లు- ప్రకటి ంచామని పేర్కొన్నారు. వేదిక పైకి ఆహ్వానించి ప్రమాణ స్వీకారం చేయి ంచారు. ఎన్నికల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులకు కలెక్టర్ ధన్య వాదాలు తెలిపారు.

# సంపాదకీయం

## జమిలీకి జై కొట్టేస్తున్నారు...

దేశంలో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చింది భారతీయ జనతా పార్టీ. 2014, 2019, 2024 ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టింది. అటు చాలా రాష్ట్రాల్లో సైతం రాగలిగింది. ఇంకొన్ని రాష్ట్రాల్లో మిత్రపక్షాలతో కలిసి అధికారాన్ని పంచుకుంటుంది. ఎలా చూసినా బిజెపి బలమైన శక్తిగా ఉంది. అందుకే ఈ శక్తిని పదిల పరుచుకునేందుకు బిజెపి సరికొత్త ప్రయోగం 'జమిలి' వైపు అడుగులు వేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ మాట చాలా రోజులుగా వినిపిస్తోంది. తెర వెనుక కార్యాచరణ జరుగుతోంది. అయితే తాజా పరిస్థితులను చూస్తుంటే మాత్రం బిజెపి జమిలి వైపేనని తేలిపోతోంది.మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి ఆశించిన ఫలితాలు రాలేదు. బిజెపి సొంతంగానే మ్యాజిక్ ఫిగర్ దాటుతుందని అంతా అంచనా వేశారు. కానీ జనాలు అవకాశం ఇవ్వలేదు. మ్యాజిక్ ఫిగర్ కు 40 సీట్లు దూరంగా బిజెపి ఉండిపోయింది. అటువంటి సమయంలోనే తెలుగుదేశం పార్టీతోపాటు నితీష్ పార్టీ అండగా నిలిచింది. అప్పుడే జమిలీ ఎన్నికల ఆలోచనకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. జమ్మూ కాశ్మీర్ తో పాటు ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్బందులు ఎదురయ్యేసరికి జమిలి అంశం పక్కన పెట్టింది బిజెపి.తర్వాత మహారాష్ట్ర, 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో బిజెపి అధికారంలోకి రావడంతో జమిలిపై కదలిక వచ్చింది. వచ్చే ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని బిజెపి భావిస్తోంది. తద్వారా కాంగ్రెస్ పార్టీకి ఉన్న రికార్డులను అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అయితే ఇప్పుడు బిజెపి పరిస్థితి బాగుంది. ఆ పార్టీపై పాజిటివ్ ప్రచారం ఉంది. అందుకే ఇటువంటి సమయంలో జమిలి ఎన్నికల ద్వారా అనుకున్నది సాధించాలని చూస్తోంది. ఇప్పటికే జమిలి బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చింది. ఆరు నెలల పాటు అధ్యయనం కూడా ముగిసింది. బిజెపి పాలిత రాష్ట్రాలే ఇప్పుడు ఎక్కువగా ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో బలమైన మిత్రపక్షాలు కూడా కొనసాగుతున్నాయి. అందుకే జమిలీపై ఏకాభిప్రాయానికి వచ్చి.. ముందస్తు ఎన్నికలకు సిద్ధపడుతోంది బీజేపీ. మరి కాషాయ దళం ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.ప్రస్తుతం కేంద్రంలో పాలుపంచుకుంటున్న కీలక నేత చంద్రబాబు సైతం జమిలి కి జై కొట్టారు. అన్ని ఎన్నికలు ఒకేసారి జరిగితే ఖర్చు ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. ఇది దేశానికి అవసరం కూడా అన్నారు. అయితే బిల్లు ప్రకారం, దేశంలో జమిలి ఎన్నికలు 2034 నుంచి జరిగే అవకాశముంది. 129వ రాజ్యాంగ సవరణ బిల్లు చట్టరూపం సంతరించుకున్నాక జరిగే సాధారణ ఎన్నికల అనంతరం ఏర్పడే లోక్‌సభ తొలి సిటింగ్ డేకు రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ చేస్తారు. అపాయింటెడ్ డేగా పిలిచే ఆ రోజు తర్వాత ఏర్పడిన అన్ని అసెంబ్లీలు కూడా లోక్‌సభ కాలపరిమితితోపాటే ముగుస్తాయి. ఆ తర్వాత నుంచి లోక్‌సభ, అసెంబ్లీల ఎన్నికలన్నీ ఏకకాలంలో జరుగుతాయి. లోక్‌సభగానీ, అసెంబ్లీగానీ పూర్తికాలం ముగియక ముందే రద్దయితే వాటికి 5 ఏళ్ల కాలంలో మిగిలిన సమయానికే ఎన్నికలు జరుగుతాయని బిల్లు పేర్కొంది. అందువల్ల జమిలి విధానం 2029 సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఆచరణలోకి వస్తుంది. ఉదాహరణకు 2029 మేలో సార్వత్రిక ఎన్నికలు జరిగిన అనంతరం ఏర్పడే 19వ లోక్‌సభ మొదటి సిటింగ్ తేదీని రాష్ట్రపతి జూన్ 1గా నిర్ధరిస్తే ఆ తర్వాత ఏర్పడే అసెంబ్లీలన్నీ ఆ లోక్‌సభతోపాటే ముగుస్తాయి. దీనివల్ల ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.2004 నుంచి కూడా వాటి ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలతోపాటే జరుగుతున్నందున 2029, 2034లోనూ అదే విధానం కొనసాగుతుంది. తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లకు తదుపరి అసెంబ్లీ ఎన్నిక 2028 నవంబరు– డిసెంబరులో జరిగి 2033 నవంబరు వరకూ మనుగడలో ఉంటాయి. 2029లో ఏర్పడే 19వ లోక్‌సభ కాలపరిమితి 2034 మేలో ముగియనున్నందున 2033లో జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు, 2034 లోక్‌సభ ఎన్నికలకు మధ్య ఏర్పడే 6 నెలల వ్యవధికి రాష్ట్రపతి పాలన విధించే అవకాశం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. 2028 మే, జూన్ నెలల్లో జరిగే కర్ణాటక, త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ లాంటి రాష్ట్రాల అసెంబ్లీలు 2033 మే, జూన్‌లలో ముగుస్తాయి. కాబట్టి ఆ ఏడాదికే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తారా లేదంటే వాటికీ రాష్ట్రపతి పాలన అమలు చేస్తారా అన్నది చూడాలి. మిగిలిన రాష్ట్రాల్లోనూ ముందూ వెనుకా ఎన్నికలు ఉండటంతో ఏం చేస్తారన్నది వేచి చూడాలి.మరోవైపు బీహార్ లో ఎన్నికలు సమీపిస్తున్నాయి. అక్కడ ఎన్డిఏ భాగస్వామ్య పక్షం అధికారంలో ఉంది. ఆ అసెంబ్లీ ఎన్నికలతో పాటు జమిలి జరిగితే తప్పకుండా సీఎం నితీష్ కుమార్ ఆహ్వానిస్తారు. అయితే ఈ విషయంలో పక్కా ఆలోచనతో అడుగులు వేస్తోంది భారతీయ జనతా పార్టీ. జమిలి ద్వారా సరికొత్త రికార్డులను క్రియేట్ చేయాలని చూస్తోంది.

# దుర్గగుడి భూముల లీజ్ పై నివేదిక

విజయవాడ, మార్చి 27,(శ్రీచక్ర) వందల కోట్ల ఖరీదు చేసే విజయవాడ దుర్గగుడి భూముల లీజు పొడిగింపు వ్యవహారంలో దేవాదాయ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు ఆరు ఎకరాల భూమి లీజు పొడిగింపుకు ముందే దుర్గగుడి భూముల ప్రస్తుత స్థితిపై సమగ్ర నివేదిక సమర్పించాలని దేవాదాయ శాఖ కమిషనర్‌ను ఆ శాఖ కార్యదర్శి ఆదేశించారు. వందల కోట్ల ఖరీదు చేసే విజయవాడ దుర్గగుడి భూముల్ని యాభై ఏళ్లకు లీజు పొడిగించాలనే ప్రతిపాదనలు వెలుగులోకి రావడంతో దేవాదాయ శాఖ చర్యలు చేపట్టింది. విజయవాడ పటమట సబ్ రిజిస్ట్రార్ పరిధిలో సర్వే నంబర్ 17లొ ఉన్న 5 ఎకరాల 98 సెంట్ల భూముల ప్రస్తుత స్థితిపై సమగ్ర నివేదికను సమర్పించాలని దేవాదాయ శాఖ కమిషనర్‌ను ఆ శాఖ కార్యదర్శి ఆదేశించారు.విజయవాడ నగరం మధ్యలో దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానానికి ఉన్న భూముల్ని పలు సంస్థలకు లీజుకు ఇచ్చారు. ఈ క్రమంలో సిద్ధార్థ అకాడమీకి ఇచ్చిన 5.98 ఎకరాల భూమి లీజు పొడిగింపుపై ఆ శాఖ కమిషనర్ ఫిబ్రవరి 5వ తేదీన దేవాదాయ శాఖలో ప్రతిపాదించారు. దీనిపై అభ్యంతరాలు లేవనెత్తుతూ దేవాదాయశాఖ ఫిబ్రవరి 17 కమిషనర్‌కు మెమో పంపింది. ఆ తర్వాత ఫిబ్రవరి 17, 19 తేదీల్లో లీజు వ్యవహారంపై కమిషనర్ వివరణలు ఇచ్చారు.భూములపై కమిషనర్ ఇచ్చిన వివరణలతో సంతృప్తి చెందని దేవాదాయ శాఖ కార్యదర్శి వాటిపై పలు కొర్రీలు వేశారు. భూమి వాస్తవ స్థితితో పాటు దాని సరిహద్దుల్ని ఖరారు చేసి రీ సర్వే చేయడంతో పాటు వాటిని డిజిటలైజ్ చేయాలని సూచించారు. దుర్గ గుడికి చెందిన భూమి లీజుకు సంబంధించిన అసలు ప్రతులను జత చేయాలని, లీజు నియమ నిబంధనలు అమలు చేస్తున్నారో లేదో క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని మెమోలో పేర్కొన్నారు.విజయవాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ మాస్టర్ ప్లాన్‌లకు అనుగుణంగా భూమి వినియోగాన్ని నిర్ధారించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఛారిటబుల్ అండ్ హిందూ ధార్మిక సంస్థలు, దేవాదాయ శాఖ చట్టం 2003కు అనుగుణంగా నిబంధనలు అమలవుతున్నాయో లేదో స్పష్టం చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.1978 డిసెంబర్ 6వ తేదీన జరిగిన దుర్గగుడి భూముల లీజ్ అగ్రిమెంట్ నిబంధనల అమలు స్థితిని తెలియచేయాలని, లీజుదారులు నిబంధనలు అమలు చేసిన తీరుపై సమగ్ర వివరాలు తెలియచేయాలని, అద్దె చెల్లింపులు, బకాయిల వివరాలను తెలియచేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దుర్గ మల్లేశ్వర దేవస్థానం విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో జరిగే అన్ని పరిణామాలను బేరీజు వేసుకుని లీజు ధరను ఖరారు చేయాలని, దీనిపై అత్యవసరంగా నివేదికను సమర్పించాలని దేవాదాయ శాఖ కార్యదర్శి వినయ్‌చంద్ ఉత్తర్వులు జారీ చేశారు.విజయవాడ నగరం మధ్యలో వందల కోట్ల ఖరీదు భూముల్లో నలభై ఐదు ఏళ్ల క్రితం విద్యా సంస్థల్ని ఏర్పాటు చేశారు. సిద్ధార్థ అకాడమీ పేరుతో జరిగిన ఈ భూముల లీజు గడువు ముగియడంతో వాటిని పొడిగించాలనే ప్రతిపాదనలు దేవాదాయ శాఖకు చేరాయి. లీజు గడువును యాభై ఏళ్లకు పొడిగించడంతో పాటు నామమాత్రపు రుసుము చెల్లించాలనే ప్రతిపాదనపై దేవాదాయశాఖ ఎస్టేట్స్ విభాగం అభ్యంతరం తెలిపింది. ఈ తరహా ప్రతిపాదనలు దేవస్థానం ప్రయోజనాలకు నష్టం కలిగిస్తాయని, యాభై ఏళ్ల తర్వాత భూముల పరిస్థితిని ఇప్పుడే నిర్ధారించడం సాధ్యం కాదని పేర్కొన్నారు.విజయవాడ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం భూముల్లో ఉన్న లీజుల్ని పొడిగించాలని ప్రభుత్వ స్థాయిలో ఉన్నతాధికారుల నుంచి మౌఖిక ఆదేశాలు అందడంతో దేవాదాయ శాఖ అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఏడాదికి రూ.10లక్షల రుపాయల లీజుతో యాభై ఏళ్ల పాటు ఈ లీజును పొడిగించాలనే ప్రతిపాదనలు ఆ శాఖకు చేరాయి. విజయవాడ నగరం మధ్యలో ఉన్న ఖరీదైన భూములు కావడం, లీజు ద్వారా వచ్చే ఆదాయం భూముల విలువకు తగినట్టు లేకపోవడంతో ఈ వ్యవహారంలో నిర్ణయం తీసుకోవడానికి దేవాదాయ శాఖ కార్యదర్శి సుముఖత చూపలేదు.విజయవాడ నగరంలో విద్యా సంస్థకు యాభై ఏళ్ల పాటు ఆరెకరాల లీజును పొడిగించాలనే ప్రతిపాదనలకు దేవాదాయ శాఖ అభ్యంతరం తెలిపింది. యాభై ఏళ్ల తర్వాత భూముల స్వాధీనత సాధ్యపడదని, ఇప్పటికే యాభై ఏళ్లుగా లీజులో ఉన్నాయని అభ్యంతరం వ్యక్తం చేసినట్టు దేవాదాయ శాఖ వర్గాలు చెబుతున్నాయి. లీజును పొడిగించాలంటే మూడేళ్లకోసారి మాత్రమే పొడిగించాలని ఒకేసారి యాభై ఏళ్ల పాటు లీజు పొడిగించడం సరికాదనే అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి.దుర్గగుడికి చెందిన భూముల లీజు పొడిగింపుపై సీఎంఓలో అధికారుల నుంచి దేవాదాయశాఖపై ఒత్తిడి పెరగడంతో భూముల వాస్తవ పరిస్థితిపై సమగ్ర సర్వే చేపట్టాలని దేవాదాయశాఖ కార్యదర్శి ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో దేవాదాయ భూముల వివరాలను డిజిటలైజ్ చేయాలని, లీజుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని, భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా సమగ్ర డేటా రూపొందించాలని దేవాదాయ శాఖ కమిషనర్‌ను ఆ శాఖ కార్యదర్శి ఆదేశించినట్టు తెలుస్తోంది. అయితే అవి అమలు కాలేదు.విజయవాడ దుర్గగుడి భూముల లీజు వ్యవహారం వెలుగు చూడటంతో దుర్గగుడి భూములపై సమగ్ర నివేదిక సమర్పించాలని దేవాదాయశాఖ కార్యదర్శి కమిషనర్‌ను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా గత పదేళ్ల కాలంలో వందల కోట్ల దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతమైనట్టు ఫిర్యాదులు అందడంతో సమగ్ర సర్వే చేపట్టాలని ఆ శాఖ భావిస్తోంది.విజయవాడ దుర్గగుడితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానమైన ఆలయాలకు దాతలు ఇచ్చిన భూములు అన్యాక్రాంతం కావడానికి రాజకీయ నాయకులే కారణమని చెబుతున్నారు. లీజుల ద్వారా ప్రభుత్వానికి మార్కెట్ ధరల ప్రకారం రావాల్సిన ఆదాయానికి గండి కొట్టేలా వ్యవహరించడంపై ప్రభుత్వ పెద్దలు దృష్టి సారించాలనే డిమాండ్ వినిపిస్తోంది.మరోవైపు దేవాదాయ శాఖలో విధానపరమైన నిర్ణయాలు తీసుకునే అధికారం కమిషనర్‌లకు ఉంటుంది. వాటిని అమోదించడం వరకే సెక్రటరీ బాధ్యత కావడంతో వివాదాస్పద నిర్ణయాలకు అమోదించడానికి వెనకడుగు వేస్తున్నట్టు తెలుస్తోంది. న్యాయస్థానాల్లో కేసులు నమోదైతే సెక్రటరీలు బాధ్యత వహించాల్సి వస్తుందనే కారణంతోనే లీజుల వ్యవహారానికి సుముఖత చూపడం లేదు.

# ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం.. గోన

**-: వర్గీకరణతో మాల. మాదిగలకు నష్టం.**
**-: రాజకీయ పబ్బం కోసం వర్గీకరణ**
**-: రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోన.. నాగరాజు**

నందికొట్కూరు,(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణతో మాల మాదిగలకు నష్టం తప్ప ఏ ప్రయోజనం లేదని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోన నాగరాజు తెలిపారు. గురువారం నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో మాల సంఘాల జేఏసీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాల సంఘాల జేఏసీ కార్యాలయాన్ని రాయలసీమ గౌరవ అధ్యక్షులు చెరుకూరి అశోక రత్నం ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోన నాగరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో అత్యుత్సాహం ప్రదర్శించి టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ చేసి దళితులలోని ఒక వర్గానికి దగ్గరయ్యారని అన్నారు. భారత రాజ్యాంగంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ దేశంలోనే 1200 కులాలు అస్పృశ్యత ,అంటరానితనం అనుభవిస్తున్న వారందరినీ ఒకే వేదికపై తెచ్చి వారికి ఆర్థిక, రాజకీయ ,ఉద్యోగాలలో రిజర్వేషన్ పొందుపరిచారన్నారు. అయితే వీటిని విడదీయడానికి గాని చేర్చడానికి గాని వీలు లేదని రాజ్యాంగం లోని 341 అధికరణ ద్వారా గట్టిగా నొక్కి చెప్పబడింది అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో మాలలు అధికంగా ఉన్నారని వర్గీకరణ వల్ల మాలలకు జరిగిన నష్టం ఏమీ లేదని అయితే దీనివల్ల మాదిగలే అధికంగా నష్టపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ రాజకీయాలకు దళితులను వర్గీకరణ పేరుతో వేరు చేయడం తప్ప ఒరిగింది ఏమీ లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో అధికార పార్టీలు రాజ్యాంగ విరుద్ధంగా వర్గీకరణ చేశారని వీటిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని పేర్కొన్నారు. మాలలంతా ఐక్యంగా జేఏసీ ఆధ్వర్యంలో జరిగే వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో పాల్గొని మాలలు సత్తా చూపించాలని చెరుకూరి అశోక్ రత్నం పిలుపునిచ్చారు ఈ. కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ నాయకులు తమ్మడపల్లె ఏసేపు, పబ్బతి శివప్రసాద్, డాక్టర్ రాజు, విశ్రాంత ఎస్సై పెరుమాళ్ళ జాన్, డాక్టర్ నల్లమల్ల ఎర్రన్న ,పాలమర్రి నాగరాజు, శీను పుల్లన్న, మేకల సుధాకర్ బీరయ్య , నక్క మల్లయ్య, అరె రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రను విజయవంతం చేయాలని గంగాధరలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

చొప్పదండి,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలోని ప్రజా కార్యాలయంలోజై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గంగాధర మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనలో ప్రశ్నార్థకంగా మారిన రాజ్యాంగ పరిరక్షణ కోసం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏడాది కాలం పాటు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలోని ప్రతి గడపను తడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పాదయాత్రను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో ఏప్రిల్ నెల మొదటి వారంలో నిర్వహిస్తున్న పాదయాత్రలో చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొంటారని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాలు ఎస్సీ, బీసీ, మైనార్టీ మహిళ,ఎస్టి,యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాగిరపు శ్రీనివాస్ రెడ్డి,రామిడి రాజిరెడ్డి,సత్తు కనుకయ్య, కొల్లిపాక స్వామి, దోర్నాల శ్రీనివాసరెడ్డి, వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దికొండ మధు, పెంచాల చందు, గరికంటి కరుణాకర్, బొడ్డు మహేష్, ముచ్చ శంకరయ్య, దూలం వీరేశం గౌడ్, నాయకులు తాళ్ళ శ్రీనివాస్, రాచమల్ల భాస్కర్, గుజ్జుల బాపురెడ్డి, రేండ్ల శ్రీనివాస్, చిప్ప చక్రపాణి, గంగాధర సుదర్శన్, పోత్తూరి ప్రభాకర్, అంజయ్య, వేముల అంజి,ముద్దం నగేష్, ఆనంద్,సాయి గౌడ్,రాజేశం, మ్యాక వినోద్,కరిం, మంత్రి మహేందర్,కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన రియల్ ఎస్టేట్


హైదరాబాద్, మార్చి 27, (న్యూస్ పల్స్) మనదేశంలో స్థిరాస్తి వ్యాపారంలో ముంబై, ఢిల్లీ, బెంగళూరు, నాగ్ పూర్, లక్నో వంటి నగరాలు ముందు వరుసలో ఉంటాయి. ఈ ప్రాంతాలలో భారీగా స్థిరాస్తి వ్యాపారం జరుగుతూ ఉంటుంది. దేశం మొత్తంలో ఇక్కడే ఎక్కువగా రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా ఉంటుంది. అయితే ఈ నగరాలలో ముంబై తరహాలో హైదరాబాదులో రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగుతూ ఉంటుంది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించడం.. హైదరాబాదులో బహుళ కంపెనీలు ఏర్పాటు కావడంతో రియల్ ఎస్టేట్ గత కొన్ని సంవత్సరాలుగా అంచనాలకు మించి ఎదుగుతోంది. ఇదే సమయంలో వర్షాలు వచ్చినప్పుడు హైదరాబాద్ నగరంలో అనేక కాలనీలు నీట మునిగిపోతున్నాయి. రోడ్లు మొత్తం జలమయం అవుతున్నాయి. భూములకు ధర విపరీతంగా పెరగడంతో హైదరాబాద్ నగరంలో ఉన్న చెరువులు మొత్తం కబ్జాకు గురయ్యాయి. నాలాలు నామరూపాలను కోల్పోయాయి. దీంతో హైదరాబాద్ నగరంలో వర్షాలు వస్తే చాలు కాలనీలకు కాలనీలు నీట మునిగిపోతున్నాయి. అయితే ఈ పరిస్థితిని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకువచ్చింది. అంతేకాదు ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో పారిన మూసీ నదిని ప్రక్షాళన చేయాలని భావించింది. దీనికి భారీగా నిధులు కేటాయించింది. హైడ్రా ఆక్రమణకు గురైన చెరువులను సంరక్షించే బాధ్యతను భుజాలకు ఎత్తుకుంది. ఇందులో కొన్ని ఆరోపణలు వినిపించినప్పటికీ.. హైడ్రా ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. చెరువుల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను నేలమట్టం చేస్తోంది. కొన్ని విషయాలలో హైడ్రా వ్యవహరిస్తున్న తీరు ఆరోపణలకు కారణమవుతున్నప్పటికీ.. ప్రభుత్వం ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. హైడ్రాకు ఇంకా మరిన్ని అధికారాలు కట్టబెట్టే ప్రయత్నం చేస్తోంది.హైడ్రా వల్ల హైదరాబాద్ మహానగరంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని.. ఇప్పట్లో పుంజుకునే అవకాశం లేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటిదాకా ఇలాంటి ఆరోపణలు భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ మాత్రమే చేశాయి. అయితే తొలిసారిగా ఎంఐఎం కూడా ఈ పల్లవి అందుకుంది.

# ఏపీని నెంబర్ వన్ చేయడమే చంద్రబాబు లక్ష్యం

కుప్పం: ఏపీని నెంబర్ వన్ చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్ష్యమని నారా భువనేశ్వరి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకి ప్రజలే కుటుంబసభ్యులు, ఆయన నిత్యం ప్రజల గురించే ఆలోచిస్తారన్నారు. కుప్పంలోని అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ లో బుధవారం నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. పేదరికం లేని సమాజం స్థాపించాలని చంద్రబాబు అనునిత్యం తపిస్తారని చెప్పారు. స్వర్ణాంధ్ర - విజన్ 2047 లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని, ఒక్కోసారి ఆయన రాత్రి 12 గంటల వరకూ పనిచేస్తారని, అయినా ఉదయం నాలుగు గంటలకే నిద్రలేచి యోగా చేస్తారని వివరించారు. తనకు చిన్న వయసులోనే వివాహమైందని, రాజకీయాల గురించి అప్పట్లో తనకు తెలీదన్నారు. తాను హెరిటేజ్ వ్యవహారాలు, ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చూసుకునేదాన్ని, చల్లపల్లిలోని ఎన్టీఆర్ మోడల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారని చెప్పారు. వారిని చూస్తే తనకు గర్వంగా అనిపిస్తుందన్నారు. యువత బాగా చదువుకోవాలని, ఉన్నతమైన లక్ష్యాలు పెట్టుకుని వాటిని సాధించాలని పిలుపు ఇచ్చారు. టెక్నాలజీ మీద అవగాహన పెంచుకోవాలని, యువత క్రమశిక్షణతో మెలుగుతూ చదువుపై దృష్టి పెడితే అద్భుత ఫలితాలు సాధించవచ్చని భువనేశ్వరి చెప్పారు.

# పేదలను ఆదుకున్నప్పుడే నిజమైన పండుగ

## రిటైర్డ్ డీయస్పీ మహబూబ్ బాషా



కర్నూలు, మార్చి 27 (శ్రీచక్ర): సమాజంలో అట్టడుగున ఉన్న పేదలను ఆదుకోవడం ప్రతి వ్యక్తీ తన కర్తవ్యంగా భావించాలని, పేదలను ఆదుకున్నప్పుడే నిజమైన పండుగని ఆయత్ ఫౌండేషన్ అధ్యక్షుడు, రిటైర్డ్ డీయస్పీ మహబూబ్ బాషా అన్నారు. గురువారం స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలోని నిరుపేద కుటుంబాలకు ఆయత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తీ సంతోషంగా జీవించాలని కోరుకోవడమే నిజమైన ప్రార్థన అని అన్నారు. గత పదిహేనేళ్ళుగా తాము తమ సొంత ఖర్చుతో పేద కుటుంబాలకు పండుగ కిట్లు అందిస్తున్నామని అన్నారు. ఆయత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాము త్వరలో వినూత్న సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నామని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వాహిద్ మాట్లాడుతూ ఒక రిటైర్డ్ పోలీసు అధికారి ఆయత్ ఫౌండేషన్ పేరుతో ఒక స్వచ్ఛంద సేవాసంస్థను ఏర్పాటు చేసి సేవాకార్యక్రమాలు చేయడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు వంద కుటుంబాలకు రంజాన్ పండుగ కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వహీదా బేగం, సభ్యులు ఆనందరావు, రామమోహన్ రెడ్డి, వెంకట్రాముడు, నాగేశ్వరబాబు, సూర్యకుమార్, జ్యోతిరాణి తదితరులు పాల్గొన్నారు.

## 4 పార్కింగ్ ప్రదేశాలకు బహిరంగ వేలంపాట

**నగరపాలకకు రూ.16.03 లక్షల ఆదాయం**

**అనివార్య కారణాలతో 2 ప్రదేశాల వేలంపాట వాయిదా**





కర్నూలు, మార్చి 27 ( శ్రీచక్ర) :నగరంలో వివిధ ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ప్రదేశాలకు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధ్వర్యంలో గురువారం బహిరంగ వేలంపాట నిర్వహించారు. స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని కౌన్సిల్ హాల్లో ప్రశాంతంగా వేలంపాటలు ముగిసాయి. మొత్తం 6 పార్కింగ్ ప్రదేశాలకు బహిరంగ వేలంపాట నిర్వహించాల్సి ఉండగా, అనివార్య కారణాల వల్ల రెండింటికీ వాయిదా పడ్డాయి. వినాయక ఘాట్ పార్కింగ్ ప్రదేశానికి ఎవరు పాట పాడటానికి ముందుకు రాకపోగా, నగరపాలక సంస్థ కార్యాలయంలోని పార్కింగ్ ప్రదేశానికి అనివార్య కారణాలతో వాయిదా వేశారు. మిగిలిన 4 పార్కింగ్ ప్రదేశాల వేలంపాట ద్వారా నగరపాలకకు రూ.16.03 లక్షల ఆదాయం సమకూరింది. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ, ఆర్ఓ జునైద్, సూపరింటెండెంట్ వాజిద్, ఆర్ఐలు తిప్పన్న, ఖలీల్, సుహైల్, డిపిఓ వినోద్, వందన, తదితరులు పాల్గొన్నారు.ప్రదేశాలను దక్కించుకున్న లీజుదారులు..1. కింగ్ మార్కెట్ కూరగాయల మార్కెట్ పార్కింగ్ ప్రదేశానికి ధరవత్తు రూ.6.35 లక్షలు నిర్ణయించగా, అత్యధికంగా పాట పాడి జి.యం.డి. ఖాజిం హుస్సేన్ రూ.6.80 లక్షలతో పార్కింగ్ ప్రదేశాన్ని దక్కించుకున్నారు.2. కింగ్ మార్కెట్ పక్కనున్న చేపల మార్కెట్ పార్కింగ్ ప్రదేశానికి ధరవత్తు రూ.1.35 లక్షలు నిర్ణయించగా, అత్యధికంగా పాట పాడి టి.జి. రమేష్ బాబు రూ.1.45 లక్షలతో పార్కింగ్ ప్రదేశాన్ని దక్కించుకున్నారు.3. కిడ్స్ వరల్డ్ పార్కింగ్ ప్రదేశానికి ధరవత్తు రూ.3.95 లక్షలు నిర్ణయించగా, అత్యధికంగా పాట పాడి వై.రామ్‌చరణ్ రూ.4.15 లక్షలతో పార్కింగ్ ప్రదేశాన్ని దక్కించుకున్నారు.4. శ్రీనివాస క్లాత్ మార్కెట్ వద్ద పార్కింగ్ ప్రదేశానికి ధరవత్తు రూ.3.24 లక్షలు నిర్ణయించగా, అత్యధికంగా పాట పాడి వై.రామ్‌చరణ్ రూ.3.63 లక్షలతో పార్కింగ్ ప్రదేశాన్ని దక్కించుకున్నారు.

## అంగ వైకల్యం నివారణ అవగాహన కోసం ప్రపంచ యాత్ర

కర్నూలు, మార్చి 27 (శ్రీచక్ర): కర్నాటక రాష్ట్రం రామనగర జిల్లా హారోహళ్లి తాలూకా (బెంగళూరు కు దగ్గర)లో నివసిస్తున్న బి.వి.నారాయణ, 64 సంవత్సరాలు వయస్సు గల ఇతను శారీరకంగా వికలాంగుడు, 54 సంవత్సరాల వయస్సులో ఉన్న సమయంలో కొంతమంది యువకులు రాత్రి మోటార్ సైకిల్ తో ఆయనను తగలడం వల్ల మోకాలు విరిగి ఇతను వికలాంగుడు అయ్యాడు. ఇతను రెండు చక్రాల మోటార్ సైకిల్ ను నాలుగు చక్రాల బండిగా తయారు చేసుకున్న వికలాంగుల మోటార్‌బైక్ లో ప్రయాణిస్తున్నారు. శారీరకంగా వికలాంగులను ప్రోత్సహించడానికి, ప్రజలలో అవగాహన కల్పించడానికి , శాంతి,సోదరభావాన్ని ప్రోత్సహించడానికి ఆయన ప్రయత్నిస్తున్నారు. ఇతను ఈ వికలాంగుల వాహనంలో ఇపుడు మొదట ఢిల్లీ చేరుకుని భారత ప్రభుత్వంచే అనుమతి పొంది అక్కడ నుండి 20 దేశాల పర్యటన చేయాలని యోచిస్తున్నారు. గతంలో సైకిల్ పై భారత శాంతి యాత్ర మరియు ప్రపంచ పర్యటన చేసి ఉన్నారు.1979-80 లో సైకిల్ పై 59 దేశాలు 96,000 కిలోమీటర్ల దూరం ప్రయాణించారు. 2008లో మోటార్ బైక్ పై భారతదేశం చుట్టూ తిరిగి వచ్చారు మరియు 2014 లో హ్యాండిక్యాప్ బైక్ లో ఇదే మార్గంలో 30 దేశాలను 30,000 మైళ్ళ దూరం ప్రయాణించారు.అంగ వైకల్యం నివారణ



కోసం అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రపంచ యాత్ర చేస్తూ బెంగళూరు నుండి ఢిల్లీ వెళ్ళు సమయంలో గురువారం కర్నూలు కలెక్టరేట్ సందర్శించిన బి.వి.నారాయణ తన యాత్ర విశేషాలు వి వా డి య వా క ం తెలియజేసుకున్నారు.


## నేడు సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం

**-మండలంలోని సంబంధిత అధికారులు హాజరు కావాలని పిలుపు..**

**-ఇన్ చార్జ్ ఎంపీడీవో రాధ**

మంత్రాలయం, మార్చి 27(శ్రీచక్ర) : మంత్రాలయం మండలంలో జరిగిన వివిధ పనులపై సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం జరుగుతుందని గురువారం ఇన్ చార్జ్ ఎంపీడీవో రాధ, ఏపీవో తిమ్మారెడ్డి పత్రిక ప్రకటన విడుదల చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం దగ్గర నేడు అనగా శు [redacted]

## ఘనంగా "గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్" పుట్టిన రోజు వేడుకలు,జనసేన పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రాల ఏర్పాటు,





ఎమ్మిగనూరు,మార్చి, 27 (శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు పట్టణంలోని తాలుకా జనసేన పార్టీ నాయకులు, మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ సమితి అధ్యక్షులు బి.సి. నాగరాజు, పవన్ కుమార్ ల ఆధ్వర్యంలో "గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్" జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండుతున్న ఎండలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఐదు చోట్ల జనసేన పార్టీ ఆధ్వర్యంలో "చలివేంద్రాలు" ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టౌన్ ఎస్సై.క్రిష్ణ నాయుడు, ఎంఎస్ జడ్పీ హెచ్ హైస్కూల్ హెచ్ఎం.క్రిష్ణ మూర్తి, మల్లేల గ్రూపు అధినేత, సామాజిక వేత్త డాక్టర్‌ల్రైడ్ రాజు, ఎన్డీఏ కూటమి నాయకులు టిడిపి ఫ్లోర్ లీడర్, మున్సిపల్ కౌన్సిలర్ వి. జి. దయాసాగర్, మాజీ కౌన్సిలర్ మధు బాబు, బిజెపి నాయకులు పట్టణ ప్రధాన కార్యదర్శి చేనేత శివ, పట్టణ ఓబిసి అధ్యక్షులు బండా రవికుమార్, రామ్ చరణ్ తేజ్ ఫ్యాన్స్ అధ్యక్షులు భరత్ మొదలైన వారు పాల్గొన్నారు. తదనంతరం వారు మాట్లాడుతూ మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ అన్న, జనసేన పార్టీ అన్న రక్త దానం, నేత్ర దానం ఇలా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలకు కేరాఫ్ అడ్రస్ అని, ఇప్పటికైనా వీరిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జనసైనికులు, కార్యకర్తలు, మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ అభిమానులు పాల్గొన్నారు.

## జి. సింగవరం ప్రభుత్వ హైస్కూల్ లో "పోక్సో యాక్ట్" పై న్యాయ విజ్ఞాన సదస్సు






కర్నూలు లీగల్, మార్చి 27, (శ్రీ చక్ర): న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జి. సింగవరంలో ని గవర్నమెంట్ హైస్కూల్ లో "పోక్సో యాక్ట్ " పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అధితిగా కర్నూలు జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ జడ్జి జి. అపర్ణ హాజరై మాట్లాడుతూ పిల్లలకు పోక్సో యాక్ట్ పై అవగాహన కల్పించారు. పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని అన్నారు. పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడకుండా పోక్సో యాక్ట్ ఉపయోగ పడుతుందని అన్నారు. పోక్సో కేసులను త్వరగ పరిష్కరించేనిదుకు ప్రత్యేక కోర్ట్ కలదని తెలిపారు. పిల్లలకు ఏమైనా సమస్య వస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్.1098కి కాల్ చేసి చెప్పవచ్చుని తెలిపారు. ఈ సదస్సులో ఇంచార్జి హెడ్ మాస్టర్ సుబ్బారాయుడు, టీచర్స్ షర్మిల, ఆదిలక్ష్మి, మృదుల, శ్యామలమ్మ పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా హరినాథ్ చౌదరి, వెంకటేశ్వర్లు



కర్నూలు లీగల్, మార్చి 27, (శ్రీ చక్ర): కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘ అద్యక్షులుగా పి.హరినాథ్ చౌదరి 92 ఓట్ల మెంటితో తన ప్రత్యర్థి బి.మురళీమోహన్ పై గెలు పొందారు. ప్రదాన కార్యదర్శి స్థానానికి జరిగిన పోటీలో ఎం. వెంకటేశ్వర్లు తన ప్రత్యర్థి ఎం. ఆంజనేయులుపై 76 ఓట్ల మెజరిటితో నెగ్గారు. జాయింట్ సెక్రెటరి స్థానానికి పోటి చేసిన ఎం.బాల మబ్రమణ్యం తన ప్రత్యం బి.కె. నాగరాజుపై 411 ఓట్ల బారి మెజరిటీతో విజయం సాధించారు. లైబ్రరీ సెక్రెటరి స్థానానికి పోటిలో ఉన్నా పి.చంద శేఖర్ తన ప్రత్యర్థి షాఫత్ పై బారి ఓట్ల మెజరిటితో విజయం సొంతం చేసుకోగా, ఉపాద్యక్ష, కోశాధికారి, క్రీడా కార్యదర్శి, మహిళా ప్రతిని స్థానాలకు త్రివిక్రమ్, గౌతంమానె, బెస్త సుధాకర్, ఊ.ఐ. అరుణలు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. గురువారం సాయంత్రం ఎన్నికల అధికారులు జి.విజయ్ కుమార్, కె.రంగనాద్, సి. ప్రబాకర్ రెడ్డిలు గెలు పొందిన వారికి డిక్లరేషన్ పత్రాలను అందజేశారు. గతంలో ఎన్నడు లేని విదంగా పోటి చేసిన అభ్యర్థులు హోరాహోరిగా ప్రచారం నిర్వహించారు. 856 మంది ఓటర్లుండగా 767 మంది ఈ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది

## అక్రమానికి గురైన రోడ్డును కాపాడండి

**సర్పంచ్ కు సుజయాంధ్ర నగర్ వాసుల వినతి**

మంత్రాలయం, మార్చి 27(శ్రీచక్ర) : మంత్రాలయంలో అక్రమానికి గురైన రోడ్డును కాపాడాలని సుజయాంధ్ర నగర్ కాలనీ వాసులు గురువారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్యకు, ఈఓఆర్డి ప్రభావతి కి వినతిపత్రం సమర్పించారు. గత కొన్ని రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు సుజయాంధ్ర నగర్ లో రోడ్డుకు అడ్డంగా బండలు పాతి కబ్జా చేశారని, ఇంతకు ముందు ముందు కూడా రోడ్డ అక్రమణపై అధికారులకు ఫిర్యాదు చేశామని వాపోయారు. కాలనీలో రోడ్డుకు అడ్డంగా బండలు పాతడంతో కాలనీ వాసులు ఇబ్బందులకు గురి




అవుతున్నారని అధికారులు తక్షణమే స్పందించి రోడ్డుకు అడ్డంగా అక్రమంగా పాతిన బండలను తొలగించాలని కోరా రు. కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి నాగం ాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై కుడా కొరడా..

**-అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు**

**-కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు**

మంత్రాలయం, మార్చి 27(శ్రీచక్ర) : మంత్రాలయంలో అక్రమ నిర్మాణాలపై కుడా అధికారులు కొరడా జులుపించారు. గురువారం జిల్లా కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మంత్రాలయంలో పర్యటించారు. పంచాయతీ, 'కుడా' అనుమతులు లేనివాటిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక రామచంద్ర నగర్, సుజయాంధ్ర నగర్ తదితర ప్రాంతాల్లో అక్రమ కట్టడాలను పరిశీలించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని భవన నిర్మాణానికి జీ+2వరకు అనుమతి ఉండగా, అనగా (గ్రౌండ్ ఫ్లోర్ తో కలిపి పైన రెండు భవనాల వరకు) తదుపరి నిర్మాణ పనులు చేపట్టిన వారు జిల్లాలోని కుడా అనుమతి తప్పనిసరి తీసుకోవాలని సూచించారు.అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారికి నోటీసులు జారీ చేశారు. ప్రతి భవనానికి అనుమతి తీసుకుంటే వాటికి విపత్తుల సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఇంతవరకు మంత్రాలయంలో అనుమతులు లేకుండా అక్రమంగా హోం స్టే లు, లాడ్జీలు నిర్వహించారని మండిపడ్డారు. ఇప్పటికైనా లాడ్జీలు నిర్మించే వారు కింద పార్కింగ్ చేసుకోవాలని తప్పకుండా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని అన్నారు. అనుమతులు లేకుండా ఇప్పటి వరకు నిర్వహించిన వాటికి నోటీసు జారీ చేశారు.సంబధిత ఇంజనీర్ లతో భవనాలకు సంబంధించిన ప్లాన్ తో పాటు అప్రవోలు చేయించి సక్రమ మార్గంలో భవనాలు నిర్మిచు కోవాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఖజానా ఖాళీ







అయిందని ప్రతి ఒక భవన నిర్మాణ యజమానులు ప్రభుత్వానికి సహకరిస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనుమతులు లేని లేవుట్లపై తనిఖీ చేసి అధికారికంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుడా అధికారులు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు అప్పటి 2019వ సంవత్సరంలో టిడిపి ప్రభుత్వ హాయంలో నిర్మించిన ఇంటి నిర్మాణాల లబ్ధిదారులకు బిల్లులు మంజూరయ్యేది ఎన్నడో....?

ఎమ్మిగనూరు,మార్చి,27 (శ్రీ చక్ర ):- కర్నూలు జిల్లాలోని నిర్మించిన 2019వ సంవత్సరం అప్పటి టిడిపి ప్రభుత్వ హాయంలో నిర్మించిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయడం లేదంటూ ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం కూడా ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు అప్పటి టిడిపి ప్రభుత్వ హాయంలో సగం బిల్లులు మంజూరైన కానీ మిగతా సగం బిల్లులను మంజూరు చేయకుండా రాజకీయ కక్షలతో అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో 2019 వ సంవత్సరంలో నిర్మించిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం లక్షన్నర రూపాయలను ఇంటి నిర్మాణాలకు బిల్లులు మంజూరైనప్పటికీ గాను అప్పటి ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు మాత్రం కేవలం 70 వేల రూపాయలు మాత్రమే బిల్లులు మంజూరు అయినాయని ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులు వాపోతున్నారు. అప్పటి టిడిపి ప్రభుత్వం అధికారం కోల్పోవడంతో, అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఎన్టీఆర్ గృహ నిర్మాణ పెండింగ్లో ఉన్న బిల్లులను ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు మంజూరు చేయకపోవడంతో మంత్రాలయం, ఎమ్మిగనూరు, పెద్దకడబూరు, కోసిగి,కౌతాళం మండలాల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన కూడా ఫలితం లేకపోవడంతో ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారంలోకి వచ్చిన ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం తక్షణమే 2019 వ సంవత్సరంలో నిర్మించిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారుల ఖాతాల్లోకి మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులు కోరుతున్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేయకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న అన్నదాతలు ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులు పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేయకపోవడంతో అన్నదాతలు అప్పులు చేసి ఇంటి నిర్మాణాలను ముగించుకున్నప్పటికీ, అప్పులు తీర్చలేక కొంతమంది అన్నదాతలు ఆత్మహత్యలే శరణ్యమని భావిస్తున్నారు. ఇప్పటికైనా అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి టిడిపి ప్రభుత్వం గత టిడిపి ప్రభుత్వంలో నిర్మించిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు పెండింగ్లో ఉన్న ఎన్టీఆర్ గృహ నిర్మాణాల బిల్లులను వెంటనే విడుదల చేసే విధంగా ఎన్డీఏ కూటమి టిడిపి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయా గ్రామీణ ప్రాంతాల ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులు వాపోతున్నారు.



## పాఠశాలలో అసెంబ్లీ కి హాజరయ్యేలా విద్యార్థులను ప్రోత్సాహించాలి ఉపాధ్యాయులు కు తెలిపిన ఎమ్ ఈ ఓ దారా.మస్తానయ్య




కోట మార్చి 27 (శ్రీ చక్ర) : పాఠశాలలో ఉదయాన్నే ఏర్పాటు చేసే అసెంబ్లీ కార్యక్రమానికి సకాలంలో అందరూ విద్యార్థులు పాల్గొనేలా ఉపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకోవాలని కోట ఎమ్ ఈ ఓ దారా.మస్తానయ్య తెలిపారు.ఈ సందర్బంగా గురువారం కోట మండలంలోని తిన్నెలపూడి గ్రామంలోని ఎమ్ పి యు ఎస్ ను ఎమ్ ఈ ఓ దారా మస్తానయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు.అదేవిధంగా ఉదయం 8 గంటలకే పాఠశాలలో నిర్వహించే అసెంబ్లీ కి హాజరయ్యారు.అనంతరం పాఠశాలలోని పలు రికార్డులును,విద్యార్థుల రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రతిరోజూ విద్యార్థులు సకాలంలో అసెంబ్లీ కి హాజరయ్యేలా బాధ్యతలు తీసుకోవాలని ఉపాధ్యాయులుకు ఎమ్ ఈ ఓ డి. మస్తానయ్య తెలియజేశారు.అంతేకాకుండా విద్యార్థులు యొక్క విద్యాభ్యాసం పై పలు ప్రశ్నలును అడిగి తెలుసుకున్నారు.

## వెబ్ ల్యాండ్ లో తప్పుల సవరణకు అవకాశం కోట తాహాసిల్దార్ కార్యాలయంలో గూడూరు సబ్ కలెక్టర్సమావేశం

కోట మార్చి 27 (శ్రీ చక్ర) : కోట మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి గురువారం గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్ రావడం జరిగింది.ఈ మేరకు స్థానిక తహసిల్దార్ కటారి.జయ జయ రావు,వీఆర్వోలు,గ్రామ సర్వేర్లతో ఆకస్మికంగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టాదారు వెబ్ ల్యాండ్ లో ఎక్కువగా తప్పులు ఉన్నాయని రైతులు తాహాసిల్దార్ కార్యాలయానికి వస్తున్నారని కోట తాహాసిల్దార్ కే.జే జే రావు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్ దృష్టికి తీసుకెళ్లారు.తక్షణమే స్పందించిన గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్ అలాంటి రైతుల వివరాలను వెరిఫికేషన్ చేసి ప్రతిపాదనలు పంపాలన్నారు. అంతేకాకుండా నోషన్ ఖాతాలు,మిస్సింగ్ నంబర్లు కు చెందిన పలు వివరాలను గ్రామాల వారీగా సేకకరించాలని రెవెన్యూ అధికారులకు తెలియజేశారు.ఇలాంటి రైతుల ద్వారా అర్జీల రూపంలో తమకు తెలిపితే వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తాహాసిల్దార్ కె.జే జే రావుకు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్ తెలిపారు.

# ఇక ఖాతాకు నలుగురు నామినీలు.. 'బ్యాంకింగ్' బిల్లుకు ఆమోదం

ప్రభాతదర్శిని, (ప్రత్యేక-ప్రతినిధి): ఇప్పటివరకు ఒక బ్యాంకు ఖాతాకు ఒకరే నామినీగా ఉండేవారు. ఇక నుంచి మనం గరిష్ఠంగా నలుగురిని నామినీలుగా పెట్టుకోవచ్చు. ఇదే రూల్ బ్యాంకుల ఫిక్స్‌డ్ డిపాజిట్ల(ఎఫ్‌డీ)కు కూడా వర్తిస్తుంది. ఈమేరకు ప్రతిపాదనలతో కూడిన బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు-2024పై పార్లమెంటు ఆమోద ముద్ర వేసింది. ఇవాళ రాజ్యసభలో ఈ బిల్లుకు మెజారిటీ ఓట్లు లభించాయి. అంతకుముందు 2024 డిసెంబరులో ఈ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. లాకర్ల విషయానికి వస్తే.. వాటికి పాత పద్ధతిలోనే ఒకరికి మించి నామినీలను పెట్టుకోవచ్చు. అయితే వారికి ప్రయారిటీని నిర్ణయించుకోవాలి. బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు-2024లోని కీలక అంశాలు ఇలా ఉన్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) పరిధిలోని బ్యాంకులు ఇప్పటివరకు ప్రతీ రెండో శుక్రవారం, నాలుగో శుక్రవారంలలో ఆర్‌బీఐకు రిపోర్టింగ్ చేసేవి. అవి ఇక నుంచి ప్రతినెలా 15న, 30న రిపోర్టింగ్ చేయాలి. ప్రభుత్వం వద్ద నమోదైన కంపెనీలలోని డైరెక్టర్ల కనీస వాటా మొత్తాన్ని రూ.5 లక్షల నుంచి రూ.2 కోట్లకు పెంచారు. డైరెక్టర్ హోదాలో ఉన్నవారు కంపెనీలోని 10 శాతం ఈక్విటీని కలిగి ఉండొచ్చు.సహకార బ్యాంకుల డైరెక్టర్ల పదవీ కాలాన్ని ఎనిమిదేళ్ల నుంచి పదేళ్లకు పెంచారు. కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టరుగా (బ్యాంక్ అకౌంట్ నామినీలు)ఉండేవారు, రాష్ట్ర సహకార బ్యాంకు బోర్డులోనూ సభ్యుడిగా వ్యవహరించొచ్చు. ఆడిటర్లకు వేతనాల చెల్లింపులో బ్యాంకులకు స్వేచ్ఛను కల్పించే నిబంధన సైతం సవరించిన చట్టంలో ఉంది.రుణాల ఎగవేతదారులపై కఠిన చర్యలు: ఉద్దేశపూర్వకంగా బ్యాంకుల అప్పులను ఎగ్గొట్టే వాళ్లను వదిలేది లేదని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తేల్చి చెప్పారు. వాళ్ల నుంచి అప్పులను వసూలు చేసేందుకు బ్యాంకులు తగిన చర్యలు చేపడతాయని స్పష్టం చేశారు. బ్యాంకుల అప్పులను 'రైట్ ఆఫ్' చేయడం అంటే మాఫీ చేసినట్టు కాదన్నారు. బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు-2024పై రాజ్యసభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ నిర్మల ఈ వివరాలను వెల్లడించారు.

# క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి

## టీడీపీ తిరుపతి పార్లమెంట్ మైనారిటీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్




కోట మార్చి 27 (శ్రీ చక్ర) : క్యాన్సర్ మహమ్మారిని ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు గాను కూటమి ప్రభుత్వం ప్రయోగాత్మకంగా తిరుపతి జిల్లాలో తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో పింక్ బస్ పేరిట మొబైల్ స్క్రీనింగ్ వాహనం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.అయితే తిరుపతి జిల్లాలోని అన్ని సచివాలయాల పరిధిలో పింక్ బస్ సేవలనందించనుంది. ఈ క్రమంలో గురువారం కోట మండలం కోటలోని గ్రామ సచివాలయం-1 ఆవరణలో పింక్ బస్ ఏర్పాటు చేశారు. తిరుపతి పార్లమెంట్ మైనారిటీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్,స్థానిక టీడీపీ ప్రజాప్రతినిధులతో కలిసి పింక్ బస్ ను సందర్శించి క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రక్రియను పరిశీలించారు.రోగులతో కొంతసేపు మాట్లాడారు.వైద్యసేవలు అందుతున్న తీరును పరిశీలించారు.అనంతరం షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ పింక్ బస్ సేవలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని వైద్యసిబ్బందికి సూచించారు.క్యాన్సర్‌ను మొదటి దశలో గుర్తించి ప్రజల ప్రాణాలు కాపాడాలనే బృహత్సంకల్పంతో ఈ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.పురుషులలో నోటి క్యాన్సర్,స్త్రీలలో రొమ్ము,గర్భాశయ క్యాన్సర్ ల గుర్తింపు ప్రక్రియ అత్యాధునిక వైద్య పరికరాలతో జరుగుతుందన్నారు. స్త్రీల కోసం ప్రత్యేకంగా మహిళా వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని స్పష్టతనిచ్చారు.నిర్భయంగా స్త్రీలు, పురుషులిరువురూ స్క్రీనింగ్ పరీక్షల్లో పాల్గొని సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని అన్నారు.ప్రస్తుత పరీక్షల్లో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ అయితే తిరుపతిలో తదుపరి చికిత్స జరుగుతుందన్నారు.శుక్రవారం కేశవరం,చిట్టేడు గ్రామాల్లో పింక్ బస్ అందుబాటులో ఉంటుందన్నారు.వచ్చే నెలలో గ్రామ సచివాలయాలు-2,3 లలో స్క్రీనింగ్ పరీక్షలు జరుగుతాయని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చిట్టేడు పీహెచ్‌సీ వైద్యాధికారి నాగరాజు,స్థానిక ఎంపీటీసీలు షేక్.షంషుద్దీన్,దారా.సురేష్, ఎంఎల్‌హెచ్‌పీలు,ఆశా వర్కర్లు,స్విమ్స్ ఆసుపత్రి వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో పౌష్టిక ఆహారంపై అవగాహన.




రామచంద్రపురం, మార్చి 27(శ్రీ చక్ర)రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ తోపాటు ద్రాక్షారామంలో గాంధినగర్ నందు పౌష్టికాహారంపై పలురకాల స్టాల్స్ ఏర్పాటుచేసి అవగాహన కల్పించారు. ఈమేరకు గురువారం ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఢిల్లీ వారిచే అయోడిన్ లోపం వల్ల పిల్లలకు ఎటువంటి అనారోగ్యాలు వస్తాయనే దానిపై పోషణ మేళ. కోనసీమ జిల్లా కోఆర్డినేటర్ కె.శ్రీనివాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ ఎస్. ప్రవీణ్, ఆర్ ఎం ఓ డాక్టర్. చక్రధర్, డిజిఓ డాక్టర్ సత్యవేణి, సునీత పాల్గొని పోషణ మేళాకు సంబంధించి స్టాల్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఎదిగే పిల్లలకు, గర్భిణీలు ,పాలిచ్చు తల్లిలకు ఎటువంటి పౌష్టికాహారం తీసుకోవాలి అనే దానిమీద ఐజిడి ద్వా మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఈసంధర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నమోదు ప్రక్రియ, (హైటు, వేటు),ఆరోగ్యకరమైన వంట పద్ధతులు, మిాఆహారాన్ని తెలుసుకోండి, పౌష్టికాహారం, విషయాలపై అవగాహన కల్పించారు, రింగ్ గేమ్, క్విజ్, ఏపోషకాలు దేని నుండి లభిస్తాయి అనే దాని గురించి అవగాహన కల్పించారు .అనంతరం విజేతలైన పిల్లలకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గర్భిణీలు ఆశావర్కర్లు అంగన్వాడీ సిబ్బంది,,ఓ ఆర్ డబ్ల్యు ఎస్ దివ్య, సునీత ,కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## తామరపల్లిలో వైసిపి ఇంచార్జి డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన.




రామచంద్రపురం, మార్చి 27(శ్రీచక్ర) కె. గంగవరం మండలం తామరపల్లి గ్రామంలో నూతనంగా చేపట్ట నున్న డ్రైనేజీ నిర్మాణానికి డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు, రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇన్చార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండల కన్వీనర్ పెట్ట శ్రీను , కె.గంగవరం మండల ఎంపీపీ పంపన నాగమణి సుబ్బారావు , తామరపల్లి సర్పంచ్ తోకల మంగా శ్రీను, ఉప సర్పంచ్ నెక్కంటి వీరభద్రం , కూళ్ల సర్పంచ్ చిల్లి నాగేశ్వరరావు , పాణింగపల్లి సర్పంచ్ చీకట్ల సునిత గోపాలం,ఎంపీటీసీ నీతిపూడి మధుబాల వెంకటరావు, కోట సర్పంచ్ మల్లిడి వెంకటరావు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పండుల గోవిందరాజు , వైఎస్ఆర్సీపీ నాయకులు చిట్టూరి చిన్ని ,గంగవరం మండల యువజన విభాగ అధ్యక్షులు మెడిశెట్టి గోవిందరాజు, గంగవరం మండల సోషల్ మీడియా అధ్యక్షుడు జంగం సత్తిబాబు, యెంటపల్లి నాని,దేవపాటి రాంబాబు,మెడిశెట్టి దుర్గారావు, ఎస్సీ,బీసీ సంఘాల పెద్దలు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లాటరీ పద్ధతిలో ఒకటిన్నర సెంటు స్థలం లబ్దిదారులకు అందిస్తాం

**ఇన్చార్జి మంత్రి మరియు మునిసిపల్ శాఖ మంత్రులు శెట్టిపల్లి భూ పరిష్కారానికి అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నాం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

(తిరుపతి జిల్లా ప్రత్యేక ప్రతినిధి) దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న శెట్టిపల్లి భూ సమస్యల పరిష్కార దిశలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చొరవతో పరిష్కార దిశగా అన్ని చర్యలు చేపట్టామని,వచ్చే ఏప్రిల్ లోపు శెట్టిపల్లి పెండింగ్ లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో ఒకటిన్నర సెంటు స్థలం కేటాయించి అందిస్తామని,శెట్టిపల్లి భూ పరిష్కారానికి అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రులు అనగాని సత్యప్రసాద్, పురపాలక శాఖ మంత్రి నారాయణ,తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు.కలెక్టర్ల సదస్సు నేపథ్యంలో విజయవాడలోముఖ్యమంత్రి దృష్టికి జిల్లా కలెక్టర్ శెట్టిపల్లి పెండింగ్ అంశాలు తీసుకెళ్లగా,వెంటనే ముఖ్యమంత్రి స్పందించి మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి కి, మున్సిపల్ శాఖ మంత్రి కి, సీసీఎల్ఏ కమిషనర్,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి, తిరుపతి జిల్లా కలెక్టర్,తిరుపతి నగరపాలక కమిషనర్ మరియు విసి తుడా లు కలిసి వెంటనే సమన్వయ సమావేశం నిర్వహించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారని కలెక్టర్ తెలిపారు.ఆ నేపథ్యంలోనే నేడు గురువారం విజయవాడలో జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయ ణ,సి సి ఎల్ ఏ కమిషనర్, మున్సి పల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్,విసి తుడా ఎన్ మౌర్య లతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రిలు శెట్టిపల్లి భూ సమస్యల పెండింగ్ అంశాలు,క్లియరెన్స్ కావాల్సిన అంశాలపై జిల్లా కలెక్టర్ పూర్తిగా నివేదించారు. ఈ సందర్భంగా గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ మాట్లాడుతూ ఒకటిన్నర సెంటు స్థలం శెట్టిపల్లి పెండింగ్ లబ్ధిదార ులకు లాటరీ పద్ధతిలో ఏప్రిల్ నెల ఆఖరి లోపు కేటాయించాలని ఆదే శించారు.అలాగే ఇతర అంశాలపై క్లియరెన్స్ మరియు రావాల్సిన జీఓ లపై కలెక్టర్ సంబంధిత కార్యదరు ్శలకు ప్రతిపాదనలు పంపి త్వరితగ తిన జీవోలు వచ్చే విధంగా పర్యవేక్షించాలని, సంబంధిత కార్యదర్శు లు తదనుగుణంగా దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రులు ఆదేశించారు.



# కృత్తివెంటి కళాశాలలో విద్యార్థులకు మలబార్ గోల్డ్ నగదు పురస్కారాలు.




రామచంద్రపురం, మార్చి 27( శ్రీచక్ర)కృత్తివెంటి ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాలో గల ప్రతిభ గల విద్యార్థులకు మలబార్ గోల్డ్ తరుపున నగదు పురస్కారాలు అందజేశారు.ఈమేరకు గురువారం మలబార్ గోల్డ్ కాకినాడ బ్రాంచ్ ఆధ్వర్యంలో కళాశాలలో వివిధ గ్రూపులకు చెందిన 9 మంది ప్రతిభ గల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు స్కాలర్షిప్స్ రూపంలో మొత్తం రూ 86 వేలరూపాయలు నగదు అందజేసి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి.సోమశేఖర రావు తెలియజేశారు.వీరిలోకళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న సిఎస్ సి విద్యార్థులు సారికకు 8 వేలు, సత్యదుర్గ కు పదివేలు, ఎం పిహెచ్ డబ్ల్యు విద్యార్థిని సంధ్యకు 8 వేలు,ఎంపీసి విద్యార్థిలు భవ్య ,హిమాశంకరి లకు ఒక్కొక్కరికి పదివేలు చొప్పున ,సిఇటి విద్యార్థిని ప్రభావాతికి పదివేలు, బైపీసీ విద్యార్థిని అపర్ణకు పదివేలు హెచ్ ఇసి విద్యార్థిని పార్వతి కి పదివేలు,సిఇసి విద్యార్థిని రేఖకు పదివేలు మొత్తం తొమ్మిది మంది విద్యార్థులు కు 86 వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అనుపమ తదితరులు పాల్గొన్నారు.

## తామరపల్లిలో వైసిపి ఇంచార్జి డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన.




రామచంద్రపురం, మార్చి 27(శ్రీచక్ర) కె. గంగవరం మండలం తామరపల్లి గ్రామంలో నూతనంగా చేపట్ట నున్న డ్రైనేజీ నిర్మాణానికి డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు, రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇన్చార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండల కన్వీనర్ పెట్ట శ్రీను , కె.గంగవరం మండల ఎంపీపీ పంపన నాగమణి సుబ్బారావు , తామరపల్లి సర్పంచ్ తోకల మంగా శ్రీను, ఉప సర్పంచ్ నెక్కంటి వీరభద్రం , కూళ్ల సర్పంచ్ చిల్లి నాగేశ్వరరావు , పాణింగపల్లి సర్పంచ్ చీకట్ల సునిత గోపాలం,ఎంపీటీసీ నీతిపూడి మధుబాల వెంకటరావు, కోట సర్పంచ్ మల్లిడి వెంకటరావు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పండుల గోవిందరాజు , వైఎస్ఆర్సీపీ నాయకులు చిట్టూరి చిన్ని ,గంగవరం మండల యువజన విభాగ అధ్యక్షులు మెడిశెట్టి గోవిందరాజు, గంగవరం మండల సోషల్ మీడియా అధ్యక్షుడు జంగం సత్తిబాబు, యెంటపల్లి నాని,దేవపాటి రాంబాబు,మెడిశెట్టి దుర్గారావు, ఎస్సీ,బీసీ సంఘాల పెద్దలు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నానికి గుండె సంబంధిత సమస్యలు

విజయవాడ,మాజీ మంత్రి, గుడివాడ మాజీ శాసనసభ్యులు కొడాలి వెంకటేశ్వర్రావు(నాని)కి హృద్రోగ సమస్యలున్నాయని వైద్యులు నిర్ధారించారు. కొన్నిరోజులుగా వైద్య పరీక్షలు చేయించుకున్న ఆయనికి గుండె సంబంధిత సమస్యలున్నట్టు, మూడు వాల్వ్ బ్లాక్ అయినట్టు వైద్యులు గుర్తించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఆయన చికిత్స తీసుకుంటున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన ఆపరేషన్కూడా చేయాల్సి ఉంటుందని వైద్యులు చెప్పారని గుడువాడ వైకాపా నేత దుక్కిపాటి శశి భూషన్ వెల్లడించారు. బంధువులు, సన్నిహితులు, గుడివాడలో పార్టీకి సంబంధించిన నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు గురవుతారనే ఉద్దేశంతో కొడాలి నాని ఈ విషయాన్ని మాకు వెల్లడించలేదు. మాజీ సీఎం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ వైయస్.జగన్మోహన్రెడ్డి డాక్టర్లతో మాట్లాడి, నానికి ఉన్న అనారోగ్యంపై వాకబు చేయుడంవల్ల, నానికి హృద్రోగ సమస్యలున్నట్టుగా మాకు తెలిసింది. ఈ విషయం తెలియక నిన్న మీడియా మిత్రులకు ప్రకటన విడుదలచేశాను. కొడాలి నానికి అందిస్తున్న చికిత్స విజయవంతం కావాలని, వెంటనే కోలుకోవాలని ఆయన సన్నిహితులు, గుడివాడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరుకుంటున్నారని అన్నారు.

## ప్రవీణ్ మృతికి ఆ రెడ్ కారే కారణమా...



రాజమండ్రి, మార్చి 27, తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం శివారు కొంతమూరు వద్ద వద్ద పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ చనిపోయి కనిపించడం తెలుగు రాష్ట్రాలను షేక్ చేస్తోంది. ప్రవీణ్‌ది రోడ్డు ప్రమాదమని అనుకున్నప్పటికీ పాస్టర్లు మాత్రం ఇది హత్యగా అనుమానిస్తున్నారు. అందుకే ఈ కేసు చాలా సీరియస్ అయింది. ప్రభుత్వం కూడా సమగ్ర విచారణకు ఆదేశించింది. ప్రవీణ్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేస్తున్న పోలీసులు వివిధ కోణాల్లో కేసు విచారణ చేస్తున్నారు. అర్ధరాత్రి వేళ చనిపోయినట్టు గుర్తించిన పోలీసు?ల ఆ టైంలో ఏం జరిగిందో తెలుసుకుంటున్నారు. కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ నేతృత్వంలో ఇద్దరు సీఐలు, ఎస్సైలతో కూడిన టీం ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. ఇప్పటి వరకు జరిగిన విచారణలో కీలకమైన ఆధారాలు సేకరించారు. ఇంకా ఎవరి వద్దైనా ఆధారాలు ఉంటే పోలీసులకు అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. కొవ్వూరు టోల్ గేట్ సమీపంలో ప్రవీణ్ టూవీలర్‌పై వెళ్తున్న సీసీటీవీ ఫుటేజ్ లభించింది. వాటి ఆధారంగా కేసును ఎనలైజ్ చేసిన పోలీసులు రాత్రి సోమవారం రాత్రి 11.43 గంటలకు ప్రమాదం జరిగినట్టు అనుమానిస్తున్నారు. టోల్ గేట్ నుంచి 11.31 నిమిషాలకు బయల్దేరిన తర్వాత ప్రమాదం జరిగిన 11. 43 నిమిషాల మధ్య ఏం జరిగిందనేది ఇప్పుడు కేసులో కీలకం. ఈ టోల్‌గేట్‌ను దాటుకొని ప్రవీణ్ వెళ్లిన వాహనంతోపాటు మరికొన్ని వాహనాలు అదే టైంలో అటుగా వెళ్లాయి. ఐదు వాహనాల్లో ఓ రెడ్ కలర్ కారు కూడా ఉంది. అది ప్రవీణ్ టూవీలర్‌తోపాటే ముందుకు మూవ్ అయింది. ఇప్పుడు పోలీసులు ఆ కారుపై కూడా ఫోకస్ పెట్టారు. ఆ కారులో ఎవరు ప్రయాణించారు. మిగతా వాహనాలపై కూడా దృష్టి పెట్టారు. ప్రవీణ్ కుమార్ ఫోన్ కాల్‌డేటాను కూడా పోలీసులు ఎనాలసిస్ చేస్తున్నారు. ఆఖరి కాల్ రామ్మోహన్ ఆర్‌జేకి వెళ్లిందని పోలీసులు చెప్పారు. డెడ్‌బాడీ గురించి తెలిసిన తర్వాత ఆఖరి ఫోన్‌కాల్ చేసిన వ్యక్తికే ఫోన్ చేసి రప్పించారు. రామ్మోహన్ అతని భార్య వచ్చారు. వచ్చిన తర్వాత డెడ్‌బాడీ ప్రవీణ?కుమార్‌ది అని అన్నారు. విషయాన్ని కుటుంబ సభ్యులకు చేరవేశారు. హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ ప్రవీణ్‌కుమార్ తెలుగు రాష్ట్రాల్లోనే పెను సంచలనంగా మారింది. హైదరాబాద్ నుంచి వచ్చిన కుటుంబ సభ్యులు అనుమానాస్పద మృతిగా కేసు పెట్టారు. ఓవైపు కుటుంబ సభ్యులు, మరోవైపు పాస్టర్ల డిమాండ్‌తో ఈ కేసులో సమగ్ర దర్యాప్తునకు ప్రభుత్వం ఆదేశించింది. కుటుంబ సభ్యుల సమక్షంలోనే పోస్టుమార్టం కూడా పూర్తి చేశారు. ప్రస్తుతానికి పోలీసులు విచారిస్తున్నప్పటికీ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌తో దర్యాప్తు చేయనున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. మృతదేహం తీసుకెళ్లకుండానే పాస్టర్లు ఆందోళన చేపట్టారు. దీనిపై చాలా అనుమానాలు ఉన్నాయని ప్రభుత్వం, అధికారుల నుంచి స్పష్టమైన సమాధానం రావాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న వారిని, కుటుంబ సభ్యులను ఒప్పించి డెడ్‌బాడీని హైదరాబాద్‌కు తరలించారు. ప్రవీణ్ మరణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి అనితగ్ర్భ్రాంతి వ్యక్తం చేశారు. కచ్చితంగా ఇది హత్య అయితే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## లిక్కర్ స్కామ్ డొంక కదులుతోంది...

రాజమండ్రి, మార్చి 27, వైసీపీ అధినేత జగన్ కు లిక్కర్ స్కామ్ మెడకు చుట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. లిక్కర్ స్కామ్ లో దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయల మేరకు కుంభకోణం జరిగినట్లు నరసరావుపేట పార్లమెంటు సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు లోక్ సభలో ప్రస్తావించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ స్కామ్ పై వేగంగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తుంది. లిక్కర్ స్కామ్ పై సీబీఐ విచారణకు ఆదేశించాలని కోరాలా? లేక సిట్ ను ఏర్పాటు చేసి విచారణ చేయించాలా? అన్న దానిపై చంద్రబాబు నేడో, రేపో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఈరోజు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలసి చర్చించడం కూడా దీనికి ప్రాధాన్యత లభించింది. గత జగన్ హయాంలో వైసీపీ ప్రభుత్వమే లిక్కర్ షాపులను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించింది. లిక్కర్ షాపులను నిర్వహించడమే కాకుండా కేవలం నగదు లావాదేవీలను మాత్రమే అనుమతించింది. ఐదేళ్ల పాటు డిజిటల్ లావాదేవీలను అనుమతించకపోవడంతో అప్పటి కూటమి పార్టీల నేతలు కూడా లిక్కర్ లో భారీగా స్కామ్ జరిగినట్లు ఆరోపించారు. ఎన్నికలకు ముందు విమర్శలు చేశారు. నగదును మందుబాబుల నుంచి వసూలు చేసి వైసీపీ అగ్రనేతల ఇళ్లకు వెళ్లాయన్న ఆరోపణలు కూడా చేశారు. ఇదే సమయంలో లిక్కర్ దుకాణంలో అప్పుడు ప్రయివేటు సిబ్బందిని నియమించడంతో పాటు వారు వసూలు చేసిన డబ్బులు ఎక్కడకు వెళ్లాయన్న దానిపై విచారణ ప్రారంభం కానుంది. అయితే ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాత్రం దుబాయ్ కు నాలుగు వేల కోట్ల రూపాయలు మద్యం ద్వారా వచ్చిన డబ్బులు పంపారని, మనీలాండరింగ్ కు పాల్పడ్డారంటూ ఆరోపణలు చేయడమే కాకుండా కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలసి ఈడీ దర్యాప్తునకు ఆదేశించాలని ఆయన కోరడంతో ఇప్పుడు ఈడీ, సీబీఐ చేత దర్యాప్తు చేయించుతారా? లేక రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేకంగా సిట్ ను ఏర్పాటు చేసి విచారణ చేపట్టి చర్యలు చేపడుతుందా? అన్నది నిర్ణయం జరగకపోయినా రెండు మూడు రోజుల్లోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఈ మద్యం స్కామ్ లో ఉన్న సునీల్ రెడ్డి కోసం కూడా గాలింపు చర్యలు చేపట్టాని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది.ప్రముఖ బాండ్లను తొలగించడం, నాసిరకం బ్రాండ్లను పెట్టడంతో పాటు 20,356 కోట్ల విలువైన మద్యం అమ్మకాలను గోప్యంగా నిర్వహించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. డిస్టలరీ కంపెనీల వద్ద నుంచి పెద్దయెత్తున ముడుపులు స్వీకరించారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. అతి పెద్ద కుంభకోణమని టీడీపీ నేతలు పదే పదే చెబుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వమే ఈ దర్యాప్తు చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. సీబీఐ అంటే మళ్లీ జాప్యం జరిగే అవకాశముందని భావించి రాష్ట్ర ప్రభుత్వమే స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసి జగన్ ను అరెస్ట్ చేయడానికి అవసరమైన అన్ని దారులు వెతుకుతున్నట్లే కనిపిస్తుంది. దీనికి సంబంధించిన ఆధారాలను సేకరించే పనిలో అధికారులున్నట్లు తెలిసింది.

# మైనింగ్ అక్రమాలపై 76 పేజీల నివేదిక

కర్నూలు, మార్చి 27,వైసీపీ హయంలో ఆంధ్రప్రదేవ్ డిజిటల్ కార్పొరేషన్‌లో భారీగా అక్రమాలు జరిగినట్టు విజిలెన్స్ శాఖ విచారణలో గుర్తించారు. దర్యాప్తు నివేదిక ప్రభుత్వానికి చేరింది. అక్రమాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు చట్టపరమైన చర్యలకు ఉపక్రమించాలని విజిలెన్స్ సిఫార్సు చేసింది.వైసీపీ ప్రభుత్వ హయంలో ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ నివేదిక ప్రభుత్వానికి చేరింది. నాటి వీసీ ఎండీ వాసుదేవరెడ్డితో పాటు అక్రమాలకు బాధ్యులైన ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వానికి నష్టం కలిగించిన వారిపై న్యాయపరమైన చర్యలతో పాటు క్రమశిక్షణ చర్యలకు కమిషన్ సిఫార్సు చేసింది.ఏపీ డిజిటల్ కార్పోరేషన్‌లో లేని ఉద్యోగులకు జీతాల చెల్లింపు మొదలుకుని ప్రతి వ్యవహారంలో అక్రమాలు జరిగినట్టు విజిలెన్స్ గుర్తించింది. ఫలితంగా నాలుగేళ్లలో దాదాపు రూ.171 కోట్ల రుపాయల దుర్వినియోగం అయ్యాయని వాటిలో రూ.139 కోట్ల రుపాయలు ఇప్పటికే చెల్లింపులు జరిపినట్టు నివేదికలో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సీఐడీ, ఏసీబీతో దర్యాప్తు జరపాలని విజిలెన్స్ నివేదిక పేర్కొంది.ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌లో కోట్లాది రుపాయల దుర్వినియోగమైనట్టు తేలడంతో ఏపీ డిజిటల్ కార్పొరేషన్ వీసీ ఎండీగా వ్యవహరించిన చిన్న వాసుదేవరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా విజిలెన్స్ సిఫార్సు చేసింది.వీడియో కంటెంట్ తయారీ పేరుతో భారీగా డబ్బు దుర్వినియోగం చేశారని ఇందుకు బాధ్యులైన ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ సిఫార్సు చేసింది. డేటా మోటిఫ్ డిజిటల్ మీడియా, జిపిఆర్ పబ్లికేషన్స్, డెక్కన్ మీడియా, సాయి నందిని టెక్నో క్రియేషన్స్, షాలోక్ ఎంటర్‌టైన్‌మెంట్స్, అవిసా మీడియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ సాయి అడ్వర్‌టైజింగ్, ఆర్‌ఆర్ మీడియా అడ్వర్‌టైజింగ్, త్రీ అటమ్ లీవ్స్ సంస్థలు మోస పూరితంగా ప్రభుత్వానికి నష్టం వాటిల్లేలా చేశారని విజిలెన్స్ నివేదిక ఆరోపించింది.డెక్కన్ మీడియా, త్రీ అటమ్ లీవ్స్ స్టోరీ టెల్లింగ్ సంస్థలు జిఎస్టీ ఎగవేతలకు పాల్పడ్డారని, నగదు చెల్లింపుల్లో జరిగిన అక్రమాలను సరి చేయాలని విజిలెన్స్ నివేదికలో సిఫార్సు చేశారు. ఏపీడీసీ కార్యకలాపాలపై పూర్తి స్థాయిలో సీఐడీ, ఏసీబీ దర్యాప్తు జరపాలని విజిలెన్స్ నివేదిక అభిప్రాయపడింది.ఏపీడీసీలో జరిగిన అక్రమాలకు అప్పటి వీసీ ఎండీ చిన్న వాసుదేవరెడ్డి బాధ్యుడని విజిలెన్స్ నివేదిక పేర్కొంది. ఐ డ్రీమ్ వ్యవస్థాపకుడైన చిన వాసుదేవరెడ్డి ఐపాక్, ఐ డ్రీమ్ ఉద్యోగులను ఏపీడీసీలో ఉద్యోగులుగా చూపినట్టు విజిలెన్స్ నివేదిక పేర్కొంది. అనుభవం, అర్హతలు లేని వారిని ఉద్యోగులుగా నియమించడంలో వాసుదేవ రెడ్డి కీలకంగా వ్యవహరించారని విజిలెన్స్ ఆరోపించింది. లేని సంస్థలకు చెల్లింపులు జరపడం ద్వారా రూ. 37.20కోట్లను ఖర్చు చేసి ప్రభుత్వానికి నష్టం కలిగించారని పేర్కొంది. డేటా మోటిఫ్, జిపిఆర్ పబ్లికేషన్స్, డెక్కన్ మీడియా, సాయి నందిని క్రియేషన్స్, త్రీ ఆటమ్ లీవ్స్, అవిసా మీడియా, సాయి అడ్వర్టైజింగ్, షాలోక్ ఎంటర్‌టైన్‌మెంట?, ఆర్‌ఆర్ మీడియా సంస్థలకు లబ్ది చేకూర్చినట్టు పేర్కొన్నారు.ఏపీడీసీలో అక్రమాలను చూసి చూడనట్టు వదిలేసినందుకు, అర్హత లేని వారిని ఉద్యోగాల్లో నియమించినందుకు.. సెలక్షన్ కమిటీలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై లీగల్ యాక్షన్‌తో పాటు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేశారు.వీరిలో ఐ అండ్ పీఆర్ కమిషనర్ విజయ్‌కుమార్ రెడ్డి, ఏపీఎస్‌ఎఫ్‌ఎల్ సభ్యుడు ఐఆర్ఏఎస్ అధికారి మధుసూదన్ రెడ్డి, కె.హేమచంద్రారెడ్డి, పి.ప్రతాప్, ఐ అండ్ పీఆర్ సీఈ ఓ.మధుసూదన, చీఫ్ డిజిటల్ డైరెక్టర్ బ్రహ్మానంద పాత్ర, ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ఉద్యోగి మోతీలాల్ నాయక్, బి.నాగేశ్వరరావు. రాధాకృష్ణ, రామసుబ్బయ్య, జి.వి రామకృష్ణా రావు, ఏవీసుబ్బారెడ్డి, భూమిరెడ్డి శ్రీ వర్ధన్ రెడ్డి, పాలేశ్వరరావు, గంగవరపు సుధీర్ కుమార్, దీపిక పొన్నకంటి, శశికృష్ణ పొన్నకంటి, తాడుక అరవింద్, చెన్ను మౌనిక, నాగ భూషన్ రెడ్డి, త్రీ అటామ్ లీవ్స్ సంస్థలపై న్యాయపరమైన చర్యలకు సిఫార్సు చేశారు.76 పేజీల నివేదిక?డిజిటల్ కార్పోరేషన్ పేరుతో రూ.171.9 కోట్లను ఖర్చు చేయగా వాటిలో రూ.139.28కోట్లను విడుదల చేశారు. ఏపీడీసీలో జరిగిన అక్రమాలపై 76 పేజీల నివేదికను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ప్రభుత్వానికి అందచేసింది. యాత్ర 2 సినిమాలో నటించిన మళయాళ నటుడు మమ్ముట్టికి కూడా రూ.50లక్షల రుపాయలు ఏపీడీసీ నుంచి చెల్లింపులు జరిపినట్టు విజిలెన్స్ నివేదికలో పేర్కొన్నారు. వీడియో కంటెంట్ తయారీ పేరుతో భారీగా నిధులను మళ్లించారు. తాత్కలిక ఉద్యోగులుగా చేరిన వారిలో కొందరికి అనూహ్య ప్రయోజనాలు చేకూర్చినట్టు నివేదిక పేర్కొంది. న్యాయమూర్తులను దూషించిన కేసులో సీబీఐ అరెస్ట్ చేసిన నిందితులకు కూడా ఏపీడీసీలో ఉద్యోగులుగా కొనసాగినట్టు విజిలెన్స్ గుర్తించింది.

## పోలవరం బనకచర్ల ప్రాజెక్టు అడుగులు

ఒంగోలు, మార్చి 27, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదే పదే చెబుతున్న పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుల అనుసంధానానికి 81,900 కోట్లు ఖర్చు అవుతుందని లెక్కలు తేల్చింది ప్రభుత్వం. అయితే ఈ భారం రాష్ట్ర ఖజానాపై పడకుండా "ఆపరేషన్ మోడల్"లో అనుసంధానాన్ని పూర్తి చేయనుంది. దీనికి సంబంధించిన ఒక రూట్ మ్యాప్‌ని రెడీ చేస్తోంది ఏపీ ప్రభుత్వం. దీనికి సంబంధించిన అన్ని అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. గోదావరి జలాలను పోలవరం నుంచి లిఫ్టుల ద్వారా తరలించేందుకు అయ్యే విద్యుత్ వినియోగాన్ని ప్రాజెక్టు ప్రాంతంలోనే పంప్డ్ స్టోరేజ్, సోలార్ విద్యుత్ ప్లాంట్లు నెలకొల్పడం ద్వారా ఉత్పత్తి చేసి భారం తగ్గించవచ్చని చెప్పారు. దీనిపై సోమవారం సచివాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుల అనుసంధానానికి సంబంధించి డిటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు ఈ ఏడాది జూన్ 20 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఇదే ఏడాది అక్టోబర్ 20 కల్లా ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ ఆమోదం పొందేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు తెలిపారు. పర్యావరణ అనుమతులు కూడా పొంది, త్వరగా పనులు ప్రారంభించాలని చెప్పారు. పోలవరం-బనకచర్ల అనుసంధానానికి మొత్తం రూ.81,900 కోట్లు ఖర్చుకానుంది. ఈ అనుసంధానం ద్వారా రోజుకు 2 టీఎంసీలు డిశ్చార్జ్ అవుతుంది. 368.60 కిలోమీటర్లు ఓపెన్ కెనాల్ ద్వారా నీరు తరలిస్తారు. మెయిన్ టన్నెల్ 20.50 కిలోమీటర్లు ఉండగా, సిద్ధాపురం ట్విన్ టన్నెల్స్ 6.60 కిలోమీటర్లు, పైపులైను 17 కిలోమీటర్ల వరకు నిర్మిస్తారు. దీని కోసం మొత్తం 9 లిఫ్టులు వినియోగిస్తారు. 3,377 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చేందుకు 15,300 ఎకరాల అటవీ భూమితో కలిపి మొత్తం 54,000 ఎకరాలు సేకరించాల్సి ఉంటుంది. అలాగే బొల్లాపల్లి రిజర్వాయర్ కోసం 5 గ్రామాల్లో 18 నివాస ప్రాంతాల వారికి పునరావాసం కల్పించాల్సి ఉంది. ఈ అనుసంధాన ప్రక్రియను ప్రభుత్వం మొత్తం 3 సెగ్మెంట్లుగా చేపట్టనుంది. పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజ్ దిగువన ఉన్న పవిత్ర సంగమం వరకు తాడిపూడి వరద కాలువ ద్వారా 175 కిలోమీటర్ల వరకు 18,000 క్యూసెక్కుల డిశ్చార్జ్‌తో నీటిని తరలిస్తారు. దీనికి 1,401 ఎకరాల భూమి అవసరం అవుతుంది. దీని కోసం రూ.13,800 కోట్లు ఖర్చు కానుంది. వైకుంఠపురం నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్ వరకు 23,000 క్యూసెక్కుల డిశ్చార్జ్‌తో నీటిని తీసుకువెళ్తారు. ఇందుకు ఓపెన్ కెనాల్ 83.40 కిలోమీటర్లు, 12.05 కిలోమీటర్లు పైపులైన్, 6 లిఫ్టులు నిర్మిస్తారు. 2,493 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తారు. 230 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ సెగ్మెంట్‌లోని బొల్లాపల్లి రిజర్వాయర్‌కు 152 టీఎంసీల లైవ్ స్టోరేజ్ సామర్థ్యం ఉంటుంది. ఇందుకు రూ.35,750 కోట్ల వ్యయం అవుతుంది.బొల్లాపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్ల రెగ్యులేటర్‌కు 23,000 క్యూసెక్కుల డిశ్చార్జ్‌తో నీటిని తరలిస్తారు. ఇందుకు ఓపెన్ కెనాల్ 109.80 కిలోమీటర్లు, పైపులైన్ 5.7 కిలోమీటర్లు, మెయిన్ టన్నెల్, సిద్ధాపురం ట్విన్ టన్నెల్స్ నిర్మిస్తారు. దీనికి రూ.32,350 కోట్ల ఖర్చు అవుతుంది. పోలవరం-బనకచర్ల అనుసంధానం పూర్తైతే రాష్ట్రానికి కలిగే ప్రయోజనాలు ఇవే. మొత్తం 12.4 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతుంది. కాలువ ప్రవహించే సుమారు 400 కిలోమీటర్ల పొడవునా ఉన్న గ్రామాలకు తాగునీటి సమస్య తీరడంతోపాటు భూగర్భ జలాలు పెరుగుతాయి. అలాగే 430 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. బొల్లావల్లి రిజర్వాయర్‌లో మత్స్యసంపద... ఇలా వివిధ మార్గాల్లో ఏడాదికి రూ.12,294 కోట్ల సంపద సృష్టి జరుగుతుందని అధికారులు అంచనా వేశారు. మరి ఏపీ ప్రభుత్వం వేస్తున్న ఈ అంచనాలు ఏ మేరకు సాకారం అవుతాయో చూడాలి

## ఇంటర్ పరీక్షా విధానంలో మార్పులు

విజయవాడ, మార్చి 27, రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పబ్లిక్ పరీక్ష విధానంలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. వీటిని 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నారు. మొదటిసారిగా ఇంటర్ విద్యలో ఒక్క మార్కు ప్రశ్నలను ప్రవేశపెడుతున్నారు. ఈ మేరకు ఇంటర్ సిలబస్, ప్రశ్నపత్రాల నమూనాలో ఇంటర్మీడియట్ బోర్డు పలు మార్పులు చేసింది. ఈ మార్పుల వివరాలను తాజాగా జూనియర్ కళాశాలలకు పంపింది. ఇంటర్ మొదటి ఏడాదిలో ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌ను ప్రవేశపెడుతున్నారు. ఈ ఏడాది పదో తరగతిలో ఎన్‌సీఈఆర్టీ సిలబస్ తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. దీన్ని వచ్చే ఏడాదికి ఇంటర్మీడియట్‌కు పొడిగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఇప్పటివరకు ఇంటర్ గణితంలో ఏ, బీ పేపర్లు ఉండగా 75 మార్కుల చొప్పున 150 మార్కులకు నిర్వహిస్తున్నారు. ఇకపై పబ్లిక్ పరీక్షల్లో ఈ రెండూ కలిపి ఒక్క పేపర్‌గానే ఇవ్వనున్నారు. మార్కులు సైతం వందకు కుదిస్తున్నారు. దీంతో వచ్చే ఏడాది ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులందరూ మ్యాథమెటిక్స్ ఒక్క పేపర్ వంద మార్కులకు పరీక్ష రాయాల్సి ఉంటుంది.అలాగే భౌతిక, రసాయనశాస్త్రాలు ఇప్పటివరకు 60 మార్కుల చొప్పున ఉండగా.. ఈ మార్కులు 85కి పెరిగాయి. మొదటి ఏడాదిలోని 15 మార్కులు, రెండో ఏడాదిలోని 15 మార్కులు కలిపి 30 మార్కులకు ప్రాక్టికల్స్ ఉంటాయి. బైపీసీలోని వృక్ష, జంతుశాస్త్ర సబ్జెక్టులు రెండింటిని కలిపి ఒకే పేపర్‌గా ఇవ్వనున్నారు. దీనిని జీవశాస్త్రంగా పిలుస్తారు. ఇందులో 43 మార్కులకు వృక్ష శాస్త్రం, 42 మార్కులకు జంతుశాస్త్రం ఉంటుంది. మొత్తం 85 మార్కులకు రాత పరీక్ష నిర్వహిస్తారు. సీఈసీ గ్రూపులో కామర్స్, అకౌంటెన్సీ కలిపి 50 మార్కుల చొప్పున ఒక పేపర్ ఉంటుంది. తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం సబ్జెక్టులకు ఎలాంటి మార్పు చేయలేదు. ఆంగ్లం, కామర్స్‌లో అకౌంటెన్సీ మినహా మిగతా అన్ని సబ్జెక్టుల ప్రశ్నపత్రాల్లోనూ నాలుగు సెక్షన్లు ఉంటాయి. సైన్సు గ్రూపుల్లో ఐదు సబ్జెక్టులు మాత్రమే ఉంటాయి. అన్ని పేపర్లలోనూ ఒక్క మార్కు ప్రశ్నలు ఉంటాయి. సీబీఎస్ఈ విధానంలో వీటిని ప్రవేశపెట్టారు.వచ్చే విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొత్తం పనిదినాలు 314 ఉన్నాయి. ఇందులో 79 సెలవులు ఉన్నాయి. మిగతా 235 రోజులు తరగతులు కొనసాగుతాయి. ఈ మేరకు ఎన్‌సీఈఆర్టీ సిలబస్ అమలు చేస్తున్నందున విద్యా సంవత్సరంలోనూ మార్పు చేసింది. ఏప్రిల్ ఒకటి నుంచి ఇంటర్ విద్యార్థులకు క్లాసులు పునఃప్రారంభమవుతాయి. ఏప్రిల్ 23 వరకు తరగతులు నిర్వహించి, 24 నుంచి జూన్ ఒకటి వరకు సెలవులు ఇస్తారు. దసరా సెలవులు సెప్టెంబరు 28 నుంచి అక్టోబరు 5 వరకు, సంక్రాంతి సెలవులు జనవరి 10 నుంచి 18 వరకు ఉంటాయి.

# కాకాణికి బిగిస్తున్న ఉచ్చు



నెల్లూరు, మార్చి 27, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వరుసగా కేసుల్లో ఇరుక్కుంటున్నారు.. నెల్లూరు జిల్లా వైసీపీలో అంతో ఇంతో యాక్టివ్‌గా ఉన్న కాకాణి చుట్టూ ఉచ్చు బిగుస్తుండటం పార్టీ శ్రేణుల్లో కలకలం రేపుతోంది.. తాజాగా క్వార్ట్జ్ ఖనిజం కొల్లగొట్టిన కేసులో మాజీ మంత్రిపై కేసు నమోదు చేశారు. మరోవైపు ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి సంతకాలను ఫోర్జరీ చేసిన కేసులో ప్రభుత్వం సిట్‌ను నియమించింది. ఎంపీ సంతకాల ఫోర్జరీ కేసులో సైతం కాకాణిని నిందితుడిగా చేర్చే సూచనలు కనిపిస్తున్నాయి. సర్వేపల్లి రిజర్వాయర్‌లో గ్రావెల్ కుంభకోణం వెనుక కూడా కాకాణి హస్తం ఉన్నట్లు అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఈ పరిణామాలతో కాకాణికి కష్టకాలం తప్పదంటున్నారు.మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరెస్టుకు రంగం సిద్ధమైనట్లు జరుగుతున్న ప్రచారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది . ఇప్పటివరకు జిల్లాలో ఇద్దరూ మాజీ మంత్రులు కాకాణి, సోమిరెడ్డిల మధ్య కొనసాగుతున్న మాటల యుద్ధం పోలీసుల రికార్డులకు ఎక్కింది. ఓ మైన్ ని కొల్లగొట్టి అక్రమంగా 250 కోట్ల రూపాయలకు పైగా దోచేసినట్లు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపణలు మేరకు మైనింగ్, పోలీసు అధికారులు రంగంలోకి దిగారు. ఇప్పటికే ఈ అభియోగంపై కేసులు కూడా నమోదు చేశారు. మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఈ కేసులో నాలుగో నిందితుడిగా చేర్చారు. ఈ నేపధ్యంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్టు త్వరలోనే ఉంటుందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.వైసీపీ ప్రభుత్వ హయాంలో సైదాపురం మండలం పరిధిలో ఉన్న మైన్లలో భారీగా తవ్వకాలు జరిగాయి. ఆ క్రమంలోనే పొదలకూరు మండలంలోని రుస్తుం మైన్స్‌లో అక్రమంగా క్వార్ట్జ్ ఖనిజం కొల్లగొట్టినట్లు కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. అక్కడ కోట్ల రూపాయల విలువైన ఖనిజ సంపద రాష్ట్ర సరిహద్దులు దాటింది. ఇతర దేశాల్లో ఆ ఖనిజానికి డిమాండ్ బాగా ఉండటంతో ధర కూడా బాగానే పలికిందంట. దాంతో మైనింగ్ నిర్వహించిన వారు కోట్లకు పడగలెత్తారు.అదంతా అక్రమమని గతంలోనే మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రాష్ట్ర మైనింగ్ శాఖతో పాటు కేంద్ర మైనింగ్ శాఖలకు కూడా ఫిర్యాదు చేశారు. 250 కోట్ల విలువైన ఖనిజ సంపాదన దోచుకున్నారని ఆ ఫిర్యాదులో ఆరోపించారు. అప్పట్లో ప్రభుత్వం వైసీపీది ఉండడంతో కాకాని గోవర్ధన్ రెడ్డి పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వైసిపి ప్రభుత్వంలో ఇదే రుస్తుం మైన్స్ వద్ద సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి క్వార్ట్జ్ ఖనిజం అక్రమంగా తరలిపోతుందని మూడురోజులపాటు సత్యాగ్రహ దీక్ష కూడా చేశారు. మైనింగ్ లోడ్లతో రవాణాకు సిద్ధంగా ఉన్న 40 లారీలను టీడీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. అప్పట్లో అది పెద్ద కలకలమే రేపింది.వైసీపీ ప్రభుత్వంలో న్యాయం జరగదని భావించిన సోమిరెడ్డి కేంద్ర మైనింగ్ శాఖకు ఫిర్యాదు చేశారు. కేంద్రం ఆదేశాలకు తోడు రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఈ కేసుకు ప్రాణం వచ్చింది. ఇటీవల ఇదే అంశాన్ని ఆయన అసెంబ్లీలో కూడా ప్రస్తావించారు. తనపై హిజ్రాలతో దాడి చేపించారని చెప్పుకొచ్చారు. ఆ క్రమంలో తాజాగా ఈ మైన్స్ నుంచి కోట్ల రూపాయలు కొల్లగొట్టి దోచుకున్నారంటూ మైన్స్ అధికారులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు.అప్పటి వరకు ఆ క్వారీ వైపు కన్నెత్తి కూడా చూడని మైనింగ్ శాఖ అధికారులు అక్కడికి వెళ్లి దోచుకుపోయిన క్వార్ట్జ్ విలువ రూ.250 కోట్లకు పైగా ఉంటుందని లెక్కలు కట్టారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో మొదట ముగ్గురిపై కేసు కట్టారు. కాకాణి ప్రధాన అనుచరులు ముగ్గురి పేర్లతో తొలుత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఈ ముగ్గురు పోలీసులు తమ వద్దకు రాకముందే హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. తాజాగా మరో ఏడుగురిని ఈ కేసులో చేర్చారు.ప్రస్తుతం ఈ అంశం నెల్లూరు జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా వైసీపీ నేతలు అరెస్ట్ అవుతున్న నేపధ్యంలో కాకాణి అరెస్టు ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతోంది. కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడంతో కాకాణి ముందు వరుసలో ఉంటున్నారు. అందుకే కూటమి ప్రభుత్వం ఆయనపైన దృష్టి పెట్టిందంటున్నారు. మరోవైపు ఈ కేసు పై కాకాని గోవర్ధన్ రెడ్డి స్పందిస్తూ.. కేసుల నమోదు కొత్త విషయం ఏమి కాదని.. కేసులు పెట్టి బెదిరిస్తే భయపడే ప్రసక్తే లేదంటుండటం విశేషం.ఈ అంశంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని కాకాణి స్పష్టం చేస్తున్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## పంత్, గిల్ ఆ నిర్ణయాలు తీసుకోవద్దు: సెహ్వాగ్



హైదరాబాద్: ఐపిఎల్ 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ తొలి మ్యాచ్‌లో ఓడిపోయాయి. డిసి చేతిలో లక్నో ఓటమి చవిచూడగా గుజరాత్‌పై పంజాబ్ గెలిచింది. గుజరాత్, లక్నో కెప్టెన్లు నిర్ణయాలతో ఆ జట్టు ఓటమిని చవిచూశాయని భారత మాజీ ఆటగాడు వీరేంద్ర సెహ్వాగ్ విమర్శలు గుప్పించాడు. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడంతో రిషబ్ పంత్ విఫలం అవుతున్నాడని, ఇవాళ హైదరాబాద్ జట్టుతో ఢిల్లీ ఆడనున్న నేపథ్యంలో పంత్ దూకుడుగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించాడు. జట్టులో ఆవేశ్ ఖాన్ ఉన్న శార్థూల్ ఠాకూర్‌లాగా రెండు వికెట్లు తీసేవాడు కాదేమోనని అనుమానం వ్యక్తం చేశారు. బౌలర్లను ఉపయోగించుకోవాల్సిన బాధ్యత కెప్టెన్లపై ఉంటుందని తెలియజేశాడు. ఢిల్లీ ఒక్క ఓవర్‌లోనే గెలువలేదని, తుది వరకు పోరాటం చేసి గెలించిందని సెహ్వాగ్ ప్రశంసించారు. తుది జట్టులో లేని వారి గురించి ఆలోచన చేయకుండా ఉన్నవారితో గెలవడంతో అలవాటు చేసుకోవాలని పంత్‌కు చురకలంటించారు.సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నప్పుడు అతడిని పక్కకి పెట్టి అర్షద్ ఖాన్‌తో బౌలింగ్ చేయించడంతోనే ఓటమిని కొని తెచ్చుకున్నారని వీరేంద్ర సెహ్వాగ్ తెలిపారు. ఒక వేళ సిరాజ్‌తోనే బౌలింగ్ చేయించి పంజాబ్ ఒత్తిడికి గురైదే చెప్పుకొచ్చారు. సిరాజ్‌ను డెత్ ఓవర్లకు తీసుకరావాల్సిన అవసరం లేదన్నారు. గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా తన స్థాయికి లేనట్టుగా కనిపించాడని అన్నారు. అతడి ఉత్సహం తగ్గిందని, కెప్టెన్సీ నిర్వహించడంలో సిద్ధంగా లేనిట్టుగా కనిపిస్తోందన్నారు. బౌలర్లను ఉపయోగించుకోవడంలో గిల్ యాక్టివ్ కనిపించలేదని సెహ్వాగ్ పేర్కొన్నాడు.

## ఐపీఎల్‌లో సెకండ్ బాల్ రూల్ అమలు..! వాడుకున్న తొలి జట్టుగా నిలిచిన రాజస్థాన్ రాయల్స్..!

ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 అట్టహాసంగా ప్రారంభమైంది. 18వ సీజన్ కోసం బీసీసీఐ కొత్తగా మూడు రూల్స్‌ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. బీసీసీఐ తెచ్చిన రూల్స్‌లో ఒకటి 'రెండో ఇన్నింగ్స్‌లో రెండో కొత్త బంతి'. తొలిసారిగా ఈ రూల్‌ని బుధవారం రాజస్థాన్ రాయల్స్ ? కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో రెండో బాల్ రూల్‌ని తొలిసారి అమలు చేశారు. తాత్కాలిక కెప్టెన్ రియాన్ పరాగ్ నేతృత్వంలోని రాజస్థాన్ రాయల్స్.. కేకేఆర్ ఇన్నింగ్స్ 17వ ఓవర్‌లో బంతిని మార్చాలని అంపైర్లను కోరింది. కొత్త బంతిని తీసుకున్నా.. కేకేఆర్ చేతిలో రాజస్థాన్ పరాజయం పాలైంది. రాజస్థాన్‌కు ఇది వరుసగా రెండో ఓటమి. ఈ మ్యాచ్‌లో క్వింటన్ డికాక్ 61 బంతుల్లో 97 పరుగుల అద్భుత ఇన్నింగ్స్‌తో కోల్‌కతా ఈ సీజన్‌లో తొలి విజయాన్ని నమోదు చేసింది. ఈ సీజన్‌లో కొత్తగా బీసీసీఐ సెకండ్ బాల్ రూల్‌ని పరిచయం చేసింది. సాయంత్రం జరిగే మ్యాచులకు రెండో ఇన్నింగ్స్‌లో 11వ ఓవర్ నుంచి కొత్త బంతి ఇస్తారు. అయితే, ఆన్ ఫీల్డ్ అంపైర్లు మంచును పరిగణనలోకి తీసుకుని కొత్త బంతి ఇవ్వాలా? వద్దా? అనే నిర్ణయం తీసుకుంటారు. ఈ రూల్ మధ్యాహ్నం మ్యాచ్‌లకు వర్తించదు. రాత్రి మ్యాచుల్లో మంచు ప్రభావాన్ని తగ్గించే విషయంలో సెకండ్ బాల్ రూల్‌ని ప్రవేశపెట్టింది. మంచు కారణంగా బౌలర్లు బంతిని పట్టుకోవడం కష్టంగా ఉంటుంది. ఇది బ్యాట్స్‌మెన్‌కు, టార్గెట్ సయయంలో వారికి భారీ ప్రయోజనాన్ని అందిస్తుంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు బీసీసీఐ రాత్రి మ్యాచుల్లో రెండో బంతిని ఉ పయోగించడానికి అనుమతించే రూల్ ను బీసీసీఐ తీసుకువచ్చింది. రూల్ ప్రకారం.. రెండవ ఇన్నింగ్స్ 11వ ఓవర్ తర్వాత మైదానంలో ఉన్న అంపైర్ బంతి పరిస్థితిని అంచనా వేస్తారు. అధిక మంచు కురుస్తున్నట్లు గుర్తిస్తే.. ఫీల్డింగ్ జట్టుకు కొత్త బంతిని ఉపయోగించేందుకు అనుమతి ఇస్తారు. మ్యాచ్ మళ్లీ కొత్త బంతిని ఉపయోగించడం బౌలర్లకు అనుకూలించే అంశమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. అయితే, కేకేఆర్ బ్యాటింగ్ 17వ ఓవర్ సమయంలో.. రాజస్థాన్ రాయల్స్ కొత్త రూల్‌ని వాడింది. అయినా, మ్యాచ్‌లో పరాజయం పాలైంది.క్లిష్టమైన వికెట్‌పై కేకేఆర్ బ్యాటర్ క్వింటన్ డికాక్ అజేయంగా 97 పరుగులు చేయడంతో రాజస్థాన్ రాయల్స్‌పై కోల్‌కతా నైట్‌రైడర్స్ ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ తొమ్మిది వికెట్ల నష్టానికి 151 పరుగులు చేసింది. కేకేఆర్ బౌలర్లు వరుణ్ 17 పరుగులకు రెండు, మోయిన్ అలీ 23 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీసి రాజస్థాన్ బ్యాటింగ్‌ను కుప్పకూల్చారు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన కేకేఆర్ 17.3 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. మొయిన్ అలీ (5), కెప్టెన్ అజింక్య రహానే (18) వికెట్లను త్వరగానే కోల్పోయిన కేకేఆర్‌ను.. రఘువంశి (22)తో కలిసి క్వింటన్ డికాక్ గెలిపించాడు. డికాక్ 61 బంతుల్లో ఆరు సిక్సర్లు, ఎనిమిది బౌండరీల సహాయంతో 97 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు.



## చెపాక్ చెన్నైకి కోట.. సవాల్ తప్పదు.. ఆర్సీబీకి వాట్సన్ వార్నింగ్!



ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా శుక్రవారం చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ ఆర్సీబీతో తలపడనుంది. ఈ మ్యాచ్ రెండు జట్ల అభిమానుల మధ్య భారీ అంచనాలను రేకెత్తిస్తోంది. ఈ మ్యాచ్ కు సంబంధించిన అన్ని టికెట్లు అమ్ముడయ్యాయి. ఈ సీజన్ ను ఇరు జట్లు విజయంతోనే ప్రారంభించాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కోల్‌కతా నైట్ రైడర్స్‌ను ఈడెన్ గార్డెన్స్‌లోనే ఓడించింది. సీఎస్కే జట్టు ముంబై ఇండియన్స్ జట్టును ఓడించిన సంగతి తెలిసిందే.ఎబష్ట్రజీని ఐతిబష్ట్రజీని: పాకిస్థాన్ కెప్టెన్‌ను ఎగతాళి చేసిన ఇషాన్ కిషన్.. వీడియో వైరల్ ఎబష్ట్రజీని ఐతిబష్ట్రజీని: పాకిస్థాన్ కెప్టెన్‌ను ఎగతాళి చేసిన ఇషాన్ కిషన్.. చెన్నై సూపర్ కింగ్స్ సొంత మైదానమైన చెపాక్ స్టేడియం వేదికగా ఆర్సీబీ తలపడనుంది. ఈ వాతావరణంలో చెన్నైని దాని సొంత గడ్డపై ఓడించడం ఆర్సీబీకి అతిపెద్ద సవాల్ అని మాజీ క్రికెటర్ షేన్ వాట్సన్ అని హెచ్చరించారు. చెన్నై జట్టుతో జాగ్రత్తగా ఉండాలని.. ఒక్క పొరపాటు చేసినా ఓటమి తప్పదని వాట్సన్ వార్నింగ్ ఇచ్చాడు. వాట్సన్ కు గతంలో చెన్నై, ఆర్సీబీ రెండు జట్లలో ఆడిన అనుభవం ఉ ండడం గమనార్హం.చెన్నై సూపర్ కింగ్ సొంత మైదానమైన చెపాక్ స్టేడియంలో ఆర్సీబీకి పెనుసవాల్ తప్పదని.. సీఎస్కే జట్టులో నాణ్యమైన బౌలర్లు ఉన్నారని వాట్సన్ చెప్పుకొచ్చాడు. చెన్నై జట్టుకు ధీటుగా సమాధానం ఇవ్వాలంటే బెంగళూరు కూడా సరైన కూర్పుతో బరిలోకి దిగాలన్నారు. ముంబైపై సీఎస్కే తరఫున ఆడిన ముగ్గరు అద్భుతంగా రాణించారన్నారు. ఆ జట్టులోని ముగ్గురు స్పిన్నర్లు అశ్విన్, జడేజా, నూర్ అహ్మద్ చెపాక్ స్టేడియంలో అసాధారణంగా రాణిస్తారని చెప్పాడు. ఈ పిచ్ పై వారిని ఎదుర్కోవడం అంత తేలికేం కాదన్నాడు. సీఎస్కే తరఫున ఆడిన తొలి మ్యాచ్ లోనే నూర్ మహ్మద్ అసాధారణ ప్రదర్శన ఇచ్చాడని.. ఇది జట్టు ఆత్మవిశ్వాసాన్ని పెంచిందన్నాడు. నూర్ అహ్మద్ తమకు వికెట్ తీసే బౌలర్ అని అర్థం చేసుకున్నందుకు షేన్ వాట్సన్ సీఎస్కేను ప్రశంసించాడు.

## ఇంగ్లాండ్‌తో ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్.. కెప్టెన్సీపై బీసీసీఐ కీలక నిర్ణయం..! ఛాన్స్ అతనికేనట?



భారత జట్టు త్వరలో ఇంగ్లాండ్‌లో పర్యటించనున్నది. ఆతిథ్య జట్టుతో ఐదు టెస్టుల సిరీస్ ఆడనున్నది. ఈ సిరీస్‌కు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మనే సారథ్యం వహించనున్నట్లు సమాచారం. స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో టీమిండియా వైట్‌వాష్‌కు గురైంది. ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో ఘోర పరాజయం పాలైంది. ఆసిస్ పర్యటనలో ఐదు టెస్ట్‌కు రోహిత్ దూరంగా ఉన్న విషయం తెలిసిందే. జూన్ 20 నుంచి ఆగస్టు 4 వరకు జరిగే ఐదు టెస్టుల సిరీస్‌కు కెప్టెన్సీ బాధ్యతలను హిట్‌మ్యాన్‌కు అప్పగించాలని బీసీసీఐ నిర్ణయించినట్లు సమాచారం. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా పర్యటనలో రోహిత్ శర్మ ఫామ్ లేమితో ఇబ్బందిపడ్డాడు.ఆ తర్వాత రోహిత్ శర్మతో పాటు పలువురు సీనియర్ ప్లేయర్స్‌పై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. టెస్టుల నుంచి తప్పించాలని మాజీలతో పాటు పలువురు అభిమానులు డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. రోహిత్ శర్మ నాయకత్వంలో టీమిండియా ఇటీవల ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే రోహిత్ నాయకత్వంపై నమ్మకంతో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌కు అతన్నే కెప్టెన్‌గా నియమించాలని బీసీసీఐ భావిస్తున్నది. ఐపీఎల్ ముగింపు వరకు ఇంగ్లాండ్‌తో సిరీస్‌కు బీసీసీఐ భారత జట్టును ప్రకటించనున్నది. ఇంగ్లాండ్‌తో సిరీస్‌కు చాలా సమయం ఉన్నది. ఐపీఎల్ సుదీర్ఘంగా జరుగనుండడంతో అప్పటి వరకు ఎవరు అందుబాటులో ఉంటారో తేలనున్నది. అలాగే, ఫామ్ విషయంలోనూ స్పష్టత రానున్నది.ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఐపీఎల్ చివరి వరకు టెస్టులకు జట్టులను ప్రకటించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తున్నది. ఐదు టెస్టుల సిరీస్‌కు ముందు రెండు నాలుగు రోజుల మ్యాచులు జరుగనున్నాయి. భారత-ఏ జట్టుతో జరిగే ఈ మ్యాచుల్లో.. కొందరు సీనియర్ ప్లేయర్లను ఎంపిక చేయనున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఐదు టెస్టుల కోసం టీమిండియా 45 రోజులు ఇంగ్లాండ్‌లో పర్యటిస్తుంది. మే 30న కాంటెర్‌బరీలోని సెయింట్ లారెన్స్‌లో తొలి నాలుగు రోజుల మ్యాచ్, జూన్ 6న నార్తాంప్టన్‌లో రెండో మ్యాచ్ జరుగుతుంది. జూన్ 20 నుంచి 24 వరకు హెడింగ్లీలో తొలి టెస్ట్ మొదలవుతుంది. చివరిదైన టెస్టు జూలై 31 నుంచి ఆగస్టు 4 వరకు జరుగనున్నది.

## 650 ఎకరాలు.. ఒలింపిక్స్ కోసం రేప్ కేసు దోషికి చెందిన భూమి

2036లో ఒలింపిక్స్ నిర్వహించేందుకు భారత్ సన్నాహాలను ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు ఆ ప్రపంచ క్రీడా పండగ నిర్వహణ కోసం స్థలాన్ని వెతుకుతోంది కేంద్ర క్రీడా శాఖ. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం దగ్గర్లోని సర్దార్ పటేల్ స్పోర్ట్స్ ఎన్‌క్లేవ్, ఒలింపిక్ విలేజ్‌తో పాటు ఇతర క్రీడా మైదానాల సౌకర్యాల కోసం భూమిని సేకరించేందుకు ప్రణాళికలను రచిస్తోంది.ఇందుకోసం ఇప్పటికే రేప్ కేసులో దోషిగా తేలిన ఆశారాం బాపు ఆశ్రమానికి చెందిన భూమిని తీసుకోవాలని యోచిస్తున్నట్లు తెలిసింది. దీంతో పాటే భారతీయ సేవాసమాజం, సదాశివ ప్రజ్ఞామండల్ అనే మరో రెండు ఆశ్రమాల స్థలాలను కూడా పరిశీలిస్తోంది. దీనికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ జాతీయ మీడియా సంస్థలు.. కథనాలు ప్రచురించాయి. ఒకవేళ అనుకున్నట్టే ఈ ఆశ్రమాల స్థలాలను.. ఒలింపిక్స్ క్రీడల కోసం కేటాయిస్తే.. సదరు ఆశ్రమాలను మరోచోటికి తరలించాల్సి ఉంటుంది.అహ్మదాబాద్ మున్సిపల్ కమిషనర్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ.. మాస్టర్ ప్లాన్ తో ఈ స్థలాలని సేకరించి ఏర్పాటు చేసే ప్రక్రియను ప్రారంభించనుంది. అహ్మదాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ంజఆం) సాయంతో ఓ అంతర్జాతీయ కన్సల్టెంట్.. ఈ ఒలింపిక్ క్రీడల ఏర్పాట్లకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ తయారు చేయనుంది. ఈ మాస్టర్ ప్లాన్ లో స్టేడియం దగ్గర్లోని శివనగర్, వంజారావాస్ ప్రాంతంలోని నివాస ప్రాంతాలను కూడా ఈ క్రీడల కోసం స్థలాన్నిసేకరించనున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా దాదాపు 650 ఎకరాల భూమిని సేకరించే అవకాశం ఉన్నట్లు సమాచారం అందింది.




## బీసీసీఐ కీలక నిర్ణయం.. టీమిండియా కోచింగ్ స్టాఫ్‌లో భారీ మార్పులు!

ఇటీవల కాలంలో భారత క్రికెట్ జట్టు ఒడిదుడుకులతో నిండి ఉంది. రాహుల్ ద్రవిడ్ పర్యవేక్షణలో టీమిండియా గత సంవత్సరం ఐసీసీ టీ20 ప్రపంచ కప్ టైటిల్ ను గెలుచుకుంది. అనంతరం గౌతమ్ గంభీర్ టీమిండియా ప్రధాన కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత భారత్ న్యూజిలాండ్ తో జరిగిన స్వదేశీ సిరీస్ ను, ఆపై ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్ ను కోల్పోవలసి వచ్చింది. దీని తర్వాత టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది.ఊాఐ లబ ఖీఅః: చెపాక్ చెన్నైకి కోట.. సవాల్ తప్పదు.. ఆర్సీబీకి వాట్సన్ వార్నింగ్!ఊాఐ లబ ఖీఅః: చెపాక్ చెన్నైకి కోట.. సవాల్ తప్పదు.. ఆర్సీబీకి వాట్సన్ వార్నింగ్!గత కొన్ని నెలలుగా టీమిండియా ఒడిదుడుకుల మధ్య భారత క్రికెట్ జట్టులో మార్పుల ప్రక్రియ ప్రారంభమయ్యే సంకేతాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. టీమిండియా ఇంగ్లాండ్ పర్యటన నాటికి సహాయక స్టాఫ్ లో భారీ మార్పులు ఉండనున్నాయని వార్తలు వినిపిస్తున్నాయి. టీమిండియాతో పాటు జంబో సపోర్టింగ్ స్టాఫ్ ను పంపేందుకు బీసీసీఐ ఆసక్తి చూపించడం లేదు. ఈ క్రమంలో సహాయక సిబ్బందిలోని కొన్ని స్థానాలు ప్రభావితమవుతాయని.. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఇష్టమైన కొంతమంది వ్యక్తులు తమ ఉద్యోగాలను కోల్పోయే అవకాశం ఉ ందని సమాచారం. ఎందుకంటే ఇప్పుడు ఈ సహాయక సిబ్బందిలో మార్పులు చేయాలని బీసీసీఐ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. దీని కోసం మార్చి 29న గౌహతిలో ఉన్నత స్థాయి సమావేశం జరగనుంది.మార్చి 30న గౌహతిలో రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య మ్యాచ్‌కు కేవలం ఒక రోజు ముందు.. బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, టీం ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ల మధ్య సమావేశం జరగనుంది. ఇందులో, కోచింగ్ సిబ్బందిలో మార్పులు, తగ్గింపుకు సంబంధించిన నిర్ణయాలను చర్చించనున్నారు. దీనితో పాటు టీమిండియా ఆటగాళ్ల కొత్త కేంద్ర ఒప్పందంపై కూడా చర్చించనున్నారు. ఇప్పటివరకు దీని గురించి మరే ఇతర బీసీసీఐ అధికారికంగా సమాచారం ఇవ్వలేదు. అంటే బీసీసీఐ కార్యదర్శి మాత్రమే ఇందులో పాల్గొననున్నారు. అయితే ఈ సమావేశం అధికారికమా లేదా అనధికారికమా అనేది రాబోయే కాలంలో తెలియనుంది. పాకిస్థాన్ కెప్టెన్‌ను ఎగతాళి చేసిన ఇషాన్ కిషన్.. వీడియో వైరల్ ఎబష్ట్రజీని ఐతిబష్ట్రజీని: పాకిస్థాన్ కెప్టెన్‌ను ఎగతాళి చేసిన ఇషాన్ కిషన్.. భారత జట్టు సహాయక సిబ్బందిలో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్, ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్, అసిస్టెంట్ కోచ్‌లు ర్యాన్ టెన్ డోర్ష్, అభిషేక్ నాయర్, శిక్షణ సహాయకులు రాఘవేంద్ర, దయానంద్ గరాని, ఫిజియోథెరపిస్ట్ కమలేష్ జైన్, మసాజర్ అరుణ్ కనాడే, చేతన్ కుమార్, రాజీవ్ కుమార్, జట్టు ఆపరేషన్స్ మేనేజర్ సుమిత్ మల్లాపుర్కర్, సెక్యూరిటీ మేనేజర్, అరడజను మంది ఇతరులు ఉన్నారు. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా విజేతగా నిలవడంలో వీరందరూ కీలకపాత్రే పోషించారు. ఇదిలా ఉండగా.. రాబోయే ఇంగ్లాండ్ పర్యటనకు ప్రత్యేకం అసిస్టెంట్ కోచ్, ఫీల్డింగ్ కోచ్ అవసరం లేదని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అభిషేక్ నాయర్, దిలీప్ ను పక్కన పెట్టే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.



# ఉదయాన్నే రాగి జావ తాగితే అంతులేని శక్తి మీ సొంతం!



రాగి (ఫింగర్ మిల్లెట్) అనేది అనేక పోషకాలు కలిగిన ధాన్యం. రాగి జావ అనేది తెలుగునాట ముఖ్యమైన ఆరోగ్యకరమైన పానీయం. దీనిలో ఉండే పోషకాలు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రాగిలో ముఖ్యంగా క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ప్రోటీన్లు, ఆహార ఫైబర్, విటమిన్‌లు (ః1, ః2) లకు సమృద్ధిగా ఉంటాయి. రాగిని జావ రూపంలో తీసుకుంటే, మన శరీరానికి పుష్కల పోషకాలు అందుతాయి. రాగి జావ తాగడం వల్ల కలిగే కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు చూద్దాం. 1. ఎముకల బలం రాగిలో క్యాల్షియం అధికంగా ఉంటుంది. క్యాల్షియం మన ఎముకలకు ముఖ్యమైన మూలకం. కాబట్టి, రాగి జావ పిత్తశూల సమస్యలు, బలహీనమైన ఎముకలు ఉన్నవారికి ఎంతో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా చిన్న పిల్లలు మరియు వృద్ధులకు ఎముకల బలం కోసం రాగి జావ చాలా మంచిది. 'డీ మార్ట్, స్టార్ బజార్.. ఎందులో ధరలు తక్కువా..!" 2. ఇన్ఫెక్షన్ల నిరోధం రాగిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు ఫైటోన్యూట్రియెంట్స్ శరీరంలో ప్రమాదకరమైన ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఇది మన రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచి, అనేక రకాల ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుంది. 3. జీర్ణశక్తి పెంపు రాగి జావలో ఉండే అధిక ఫైబర్ పదార్థం జీర్ణవ్యవస్థను క్రమబద్ధీకరిస్తుంది. ఇది మలబద్ధకం సమస్యలను తగ్గించి, జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేయడంలో సహాయపడుతుంది. రోజూ రాగి జావ తాగడం వలన జీర్ణాశయ సంబంధిత సమస్యలు కూడా తగ్గుతాయి. 4. డయాబెటిస్ నియంత్రణ రాగిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. డయాబెటిస్ ఉన్నవారు కూడా రాగి జావను చక్కని ఆహారంగా పరిగణించవచ్చు. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. "ఏపీలో ఉచిత గ్యాస్ సిలెండర్లు అప్పటి నుంచే-షరతులివే-మంత్రి ప్రకటన..!" 5. బరువు తగ్గడం రాగిలో ఉండే ప్రోటీన్ మరియు ఫైబర్ అధికంగా ఉండటం వలన ఆకలి నియంత్రణలో సహాయపడుతుంది. ఇది కడుపు నిండిన భావన కలిగిస్తుండటం వలన, ఎక్కువకాలం ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల, ఇది బరువు తగ్గాలనుకునే వారికి ఎంతో మేలు చేస్తుంది. ఎన్కౌంటర్ చేయండి.. డబ్బు తీసుకెళ్లండి 5 6. రక్తహీనత నివారణ రాగిలో ఐరన్ శాతం ఎక్కువగా ఉంటుంది, ఇది రక్తహీనత (అనీమియా) సమస్యను నివారించడంలో ఎంతో సహాయపడుతుంది. గర్భిణీ స్త్రీలు మరియు రక్తహీనతకు గురయ్యే వారు ఈ రాగి జావను తీసుకోవడం ద్వారా ఐరన్ తక్కువతనాన్ని అధిగమించవచ్చు. "ఏపీలో మద్యం రేట్లు తగ్గలేదా ? రూ.99 క్వార్టర్ బాటిల్ కిక్కెంత ?" 7. చర్మ ఆరోగ్యం రాగిలో ఉండే మెథియోనిన్ అనే అమినో ఆమ్లం చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది చర్మానికి కావాల్సిన పోషకాలను అందించి, చర్మం మృదువుగా మరియు ఆరోగ్యవంతంగా ఉండేలా చేస్తుంది. 8. శరీరానికి తక్షణ శక్తి రాగి జావ తాగడం వలన శరీరానికి తక్షణ శక్తి అందుతుంది. రాగిలో గ్లూకోజ్ అందుబాటులో ఉండటం వలన ఇది శరీరానికి త్వరగా జీర్ణమై, శక్తిని అందిస్తుంది. ముఖ్యంగా ఉదయం తాగినప్పుడు ఇది ఆ రోజంతా శక్తివంతంగా ఉండటానికి సహాయపడుతుంది. 9. హృదయ ఆరోగ్యం రాగి జావలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వలన ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ గుండె సమస్యలకు కారణమవుతుంది. రాగి జావ తాగడం వలన హృదయ సంబంధిత వ్యాధులను నివారించుకోవచ్చు. 10. మానసిక ప్రశాంత రాగి జావలో ట్రిప్టోఫాన్ అనే ఎసెన్షియల్ అమినో ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో సెరోటోనిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది, ఇది మానసిక ప్రశాంతతను మరియు సంతృప్తిని కలిగిస్తుంది. కాబట్టి, రాగి జావ తరచుగా తీసుకుంటే ఒత్తిడి, మనోవ్యాధులను తగ్గించుకోవచ్చు. తయారుచేసే విధానం రాగి జావను తయారుచేయడం చాలా సులభం. ముందుగా రాగి పిండిని నీటిలో కలిపి, మరిగించడం అవసరం. ఈ మిశ్రమాన్ని బాగా మరిగించాక, చిటికెడు ఉప్పు లేదా బెల్లం కలిపి తీసుకోవచ్చు. కొందరు దీనిలో పాలు, బాదం పప్పు కూడా కలిపి రుచిగా తీసుకుంటారు. రాగి జావ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు అనేకం. ఇది ఆరోగ్యానికి సహాయపడటమే కాకుండా, శరీరానికి అవసరమైన అనేక పోషకాలను అందిస్తుంది. రాగి వంటి సంప్రదాయ ఆహార పదార్థాలు మన ఆరోగ్యాన్ని కాపాడటంలో ఎంతో ముఖ్యమైనవి. ఈ కారణంగా రాగి జావను మన ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన శైలిని కొనసాగించవచ్చు

# ప్రతి రోజూ జొన్న రొట్టెలు తింటున్నారా?.. అయితే మీ శరీరంలో కలిగే మార్పులు ఇవే!

జొన్నలు లేదా సొర్గమ్ అనేది ఒక పౌష్టిక ధాన్యం, జొన్న రొట్టెలు తెలుగునాట సంప్రదాయ ఆహార పదార్థాలలో ఒకటి. ఇది పూర్వకాలం నుండి మన ఆహారంలో ముఖ్యమైన భాగంగా ఉంది. జొన్నలలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, మరియు ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండి, శరీరానికి ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు అందిస్తాయి. జొన్న రొట్టెలు రోజూ తినడం వల్ల కలిగే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. 1. శరీరానికి శక్తి జొన్న రొట్టెలు అధిక పౌష్టిక విలువలను కలిగి ఉంటాయి. ఇవి కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్, మరియు ఇతర ముఖ్యమైన పోషకాలు ఎక్కువగా కలిగి ఉండడం వలన శరీరానికి ఇంధనం అందించి, శక్తిని నిలుపుకొంటాయి. రోజూ ఉదయాన్నే జొన్న రొట్టెలు తినడం వలన శరీరానికి అవసరమైన శక్తిని అందించి, చురుకుదనాన్ని కలిగిస్తాయి. "ఆమ్రపాలి పవన్ పేషీకి కాదు..! అందుకేనా చంద్రబాబు ఆలస్యం..?" 2. జీర్ణవ్యవస్థకు మేలు జొన్నలలో అధికంగా ఉండే డైట్ ఫైబర్ జీర్ణవ్యవస్థను క్రమబద్ధంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం సమస్యలను తగ్గించి, పేగు సంరక్షణను మెరుగుపరుస్తుంది. ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారం తినడం వలన జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. జొన్న రొట్టెలు తీసుకోవడం వలన జీర్ణం సులభంగా జరుగుతుంది. 3. బరువు తగ్గడంలో సహాయం జొన్న రొట్టెలు తినడం వలన బరువు తగ్గేందుకు సహాయపడవచ్చు. వీటిలో ఉండే పీచు (ఫైబర్) మరియు ప్రోటీన్ ఎక్కువ ఉండడం వలన, ఆకలి త్వరగా వేయదు. ఇది చాలా కాలం కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. అధిక కొలెస్ట్రాల్ తగ్గించి, అనవసరమైన కేలరీలను తగ్గించుకోవచ్చు. బరువు తగ్గాలనుకునే వారు జొన్న రొట్టెలను తమ ఆహారంలో భాగం చేసుకోవచ్చు. 4. రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ జొన్నల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, కాబట్టి ఈ రొట్టెలు తినడం వలన రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుంది. జొన్న రొట్టెలు తినడం వలన రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించి, మధుమేహం రాకుండా చూసుకోవచ్చు. "ఏపీలో మద్యం రేట్లు తగ్గలేదా ? రూ.99 క్వార్టర్ బాటిల్ కిక్కెంత ?" 5. హృదయ ఆరోగ్యం జొన్న రొట్టెలు హృదయ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో ఉండే ఫైబర్ మరియు యాంటీ ఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, గుండె సంబంధిత వ్యాధులను నివారిస్తాయి. ఇవి గుండె రోగాలను దూరంగా ఉంచడంలో సహాయపడతాయి. హృదయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి జొన్న రొట్టెలు తినడం మంచిదని సూచించబడింది. 6. రక్తహీనతను తగ్గిస్తుంది జొన్నలు అధికంగా విటమిన్లు, ఖనిజాలు కలిగి ఉంటాయి. ముఖ్యంగా, ఇనుము, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ ః వంటి విటమిన్లు శరీరానికి పుష్కలంగా అందుతాయి. ఇవి శరీరంలో రక్తహీనతను (అనీమియా) తగ్గించడంలో సహాయపడతాయి. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. " కిర్రాక్ ఆర్పీకి జబర్దస్త్ నటుడు కౌంటర్.. రోజాకు మద్దతుగా కామెంట్స్ " 7. ఎముకల బలం



జొన్నల్లో ఉన్న మెగ్నీషియం, కాల్షియం వంటి ఖనిజాలు ఎముకల బలాన్ని పెంచుతాయి. ఎముకల సంబంధిత వ్యాధులు మరియు నాజుకుతనం సమస్యలను తగ్గించడానికి జొన్న రొట్టెలు మంచి ఆహారం. దీన్ని రోజూ తినడం వలన ఎముకలు బలంగా ఉంటాయి, ముఖ్యంగా వృద్ధులకు ఇది ఎంతో మేలు చేస్తుంది. 8. కాన్సర్ నిరోధకత జొన్నల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వలన, ఇవి క్యాన్సర్ కణాల వృద్ధిని నిరోధించడంలో సహాయపడతాయి. జొన్నలలో పాలీఫినాల్స్ అనే పదార్థం ఉండి, ఇది శరీరంలో ఏర్పడే ఫ్రీ ర్యాడికల్స్‌ను తగ్గిస్తుంది. ఫ్రీ ర్యాడికల్స్ శరీరానికి హాని చేసేవి కాబట్టి, జొన్నలు తీసుకోవడం వలన ఈ ప్రమాదాన్ని నివారించవచ్చు. 9. రోగనిరోధక వ్యవస్థ బలోపేతం జొన్నల్లో ఉండే విటమిన్ సి మరియు ఇతర యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. ఇది శరీరంలో వ్యాధి కారకులను ఎదుర్కొనే శక్తిని పెంచుతుంది. రోగనిరోధక వ్యవస్థ బలంగా ఉండటంతో, శరీరం అనేక వ్యాధులను సులభంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటుంది. 10. మానసిక ప్రశాంతత జొన్నల్లో ఉండే ఫైబర్ మరియు ప్రోటీన్లు నెమ్మదిగా జీర్ణమవుతూ, మెదడుకు అవసరమైన శక్తిని అందిస్తాయి. దీనివల్ల మానసిక ప్రశాంతత కలిగించి, ఉత్కంఠ, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. రోజూ జొన్న రొట్టెలు తినడం వలన మెదడుకు సరైన ఆహారం అంది, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. జొన్న రొట్టెలు మన ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా ప్రయోజనకరంగా ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన పౌష్టిక విలువలను అందించడమే కాకుండా, జీర్ణవ్యవస్థను మెరుగుపరచడం, బరువు తగ్గించడం, గుండె ఆరోగ్యం, ఎముకల బలం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. సంప్రదాయ ఆహారంలో భాగమైన జొన్న రొట్టెలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు.

# పుచ్చ గింజలు పారేస్తున్నారా? ఇవి తెలిస్తే తెచ్చుకుని మరీ తింటారు!


ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఇటీవల ఆరోగ్యం పైన చాలామందికి అవేర్నెస్ వచ్చింది. ఈ క్రమంలో ఆరోగ్యంగా ఉండాలంటే ఏం తినాలి? ఏం తినకూడదు? అనేది తెలుసుకొని మరీ జాగ్రత్త పడుతున్నారు. ఆరోగ్యంగా ఉండాలనుకునేవారు, శరీరానికి అన్ని పోషకాలు అందాలని భావించేవారు కొన్ని రకాల గింజలను తింటే ప్రయోజనం ఉంటుందని గుర్తించారు. గుమ్మడి గింజలు, పొద్దుతిరుగుడు గింజలు, పుచ్చ గింజలు, ఫ్లాక్స్ సీడ్స్ ఇలా రకరకాల గింజలు మన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని గుర్తించారు. పుచ్చ గింజల్లో పోషకాలు ఫుల్ ఇక గింజలలో విశేషమైన పోషకాలు ఉన్న పుచ్చగింజలు ఇచ్చే ఆరోగ్య ప్రయోజనాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చాలామంది పుచ్చకాయలను తిని పుచ్చగింజలను మాత్రం పారేస్తారు. అయితే పుచ్చగింజల్లో బోలెడు పోషకాలు ఉంటాయని అవి మనకు కావలసిన ఆరోగ్యాన్ని ఇస్తాయని తెలుసుకోవలసిన అవసరం ఉంది. పుచ్చకాయ గింజల్లో విటమిన్లతో పాటు మెగ్నీషియం, ఐరన్, పొటాషియం, ఫాస్ఫరస్, జింక్, కాపర్, మాంగనీస్ సమృద్ధిగా ఉంటాయి. "ఆమ్రపాలి పవన్ పేషీకి కాదు..! అందుకేనా చంద్రబాబు ఆలస్యం..?" పుచ్చ గింజలతో గొప్ప ఆరోగ్య ప్రయోజనాలు పుచ్చగింజలలో ఉండే అమైనో యాసిడ్ లు రక్తనాళాలను వెడల్పు చేసి రక్తప్రసరణ సాఫీగా జరిగేలా చేస్తాయి. పుచ్చ గింజలు మనకు గుండె జబ్బులు రాకుండా నిరోధిస్తాయి. మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని గణనీయంగా పెంచుతాయి. పుచ్చగింజల్లో ఉండే మోనోసాచ్యురేటెడ్, పాలి అన్సాచ్యురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. పుచ్చ గింజలతో పురుషులలో వీర్య కణాల వృద్ధి పుచ్చగింజలలో ఉండే లైకోపీన్ పురుషులలో వీర్యకణాల అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుంది. పుచ్చ గింజలు స్పెర్మ్ కౌంటును పెంచి, స్పెర్మ్ నాణ్యతను కూడా మెరుగుపరుస్తాయి. పురుషుల సంతాన ఉత్పత్తికి ఇవి ఎంతగానో దోహదం చేస్తుంది. పుచ్చ గింజలను ఆహారంలో భాగంగా చేసుకుంటే కండరాలు బలోపేతం అవుతాయి. ఇవి కండరాల నొప్పులను గణనీయంగా తగ్గిస్తాయి. పుచ్చ గింజలు మన మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. : ఎన్కౌంటర్ చేయండి.. డబ్బు తీసుకెళ్లండి ၊ బరువు తగ్గేందుకు పుచ్చ గింజలు మన శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి కాపాడతాయి. మన జ్ఞాపక శక్తిని పెంచడానికి, ఏకాగ్రతను మెరుగుపరచడానికి పుచ్చ గింజలు ఎంతగానో దోహదం చేస్తాయి. బరువు తగ్గడానికి కూడా పుచ్చ గింజలు దోహదం చేస్తాయి. పుచ్చగింజలలో లభించే మెగ్నీషియం జీవక్రియకు సంబంధించిన శక్తి ఉత్పత్తిలో ముఖ్యమైన పాత్ర పోషించి మన జీవక్రియను మెరుగుపరుస్తుంది. పుచ్చ గింజలలో చాలా తక్కువ క్యాలరీలు ఉండడం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి పోషకాహారం అని చెప్పాలి.



# ఇంట్లో ఈ మొక్కలుంటే..అందానికి అందం, ఆరోగ్యానికి ఆరోగ్యం

ఇంట్లో పెంచుకునే మొక్కలు అందానికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తాయి. కొన్ని మొక్కలు గాలిని శుద్ధి చేస్తాయి, ఒత్తిడిని తగ్గిస్తాయి, మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. ఆరోగ్యానికి మేలు చేసే కొన్ని మొక్కలు: స్నేక్ ప్లాంట్: ఈ మొక్క గాలిలోని బెంజీన్, ఫార్మాల్డిహైడ్ వంటి విషపదార్థాలను తొలగించి గాలిని శుద్ధి చేస్తుంది. ఇది చాలా తక్కువ నీరు అవసరమైన మొక్క కాబట్టి, దీనిని పెంచడం చాలా సులభం. అలోవెరా: అలోవెరా మొక్క చర్మ సంరక్షణకు చాలా ఉపయోగపడుతుంది. ఇది గాయాలు మానేయడానికి, చర్మం మంట తగ్గించడానికి సహాయపడుతుంది. తులసి: తులసి మొక్క ఆయుర్వేదంలో చాలా ప్రాముఖ్యత కలిగి ఉంది. ఇది జలుబు, దగ్గు వంటి సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది. "తెలంగాణ ఐఏఎస్ అధికారికి ఏపీలో తొలి పోస్టింగ్-ఎక్కడో తెలుసా ?" స్పైడర్ ప్లాంట్: స్పైడర్ ప్లాంట్ గాలిని శుద్ధి చేయడంతో పాటు, వాతావరణాన్ని తేమగా ఉంచుతుంది. ఇది చాలా తక్కువ కాంతిలో కూడా బాగా పెరుగుతుంది. పీస్ లిల్లీ: పీస్ లిల్లీ మొక్క గాలిలోని బెంజీన్, ఫార్మాల్డిహైడ్, ట్రైక్లోరోఎథిలిన్ వంటి విషపదార్థాలను తొలగించి గాలిని శుద్ధి చేస్తుంది. ఇది నిద్రను ప్రేరేపించడానికి కూడా సహాయపడుతుంది. ఇంట్లో మొక్కలు పెంచడం వల్ల కలిగే మరికొన్ని ప్రయోజనాలు: మొక్కలను చూడడం, వాటిని తాకడం మనసును ప్రశాంతంగా ఉంచుతుంది.మొక్కలను పెంచడం ఒక రకమైన కళ. ఇది మనలోని క్రియేటివిటీని పెంపొందిస్తుంది. మొక్కలు గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌ను తీసుకొని ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. ఇది గాలి నాణ్యతను మెరుగుపరుస్తుంది.మొక్కలు ఎంచుకునేటప్పుడు ఈ కారణాలను పరిగణనలోకి తీసుకోండి. కొన్ని మొక్కలు ఎక్కువ కాంతిని ఇష్టపడతాయి, మరికొన్ని తక్కువ కాంతిలో బాగా పెరుగుతాయి.కొన్ని మొక్కలకు ఎక్కువ నీరు అవసరం, మరికొన్ని తక్కువ నీరు అవసరం.మీ ఇంటి అలంకరణ: మీ ఇంటి అలంకరణకు తగిన మొక్కలను ఎంచుకోండి. ఎన్కౌంటర్ చేయండి.. డబ్బు తీసుకెళ్లండి ၊ ముఖ్యమైన విషయం: మొక్కలను ఎంచుకునేటప్పుడు, అవి విషపూరితమైనవో కావో తెలుసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా పిల్లలు లేదా పెంపుడు జంతువులు ఉన్న ఇళ్లలో విషపూరితమైన మొక్కలను పెంచకూడదు. చిట్కాలు: మొక్కలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచండి.మొక్కలకు తగినంత నీరు మరియు ఎరువులు అందించండి.మొక్కలను క్రమం తప్పకుండా కత్తిరించండి. మీ ఇంటిని ప్రకృతి అందంతో నింపడానికి మరియు ఆరోగ్యంగా ఉండడానికి మొక్కలు పెంచడం చాలా మంచి మార్గం.






# నాగ చైతన్య ఒత్తిడిలో ఉంటే మ్యాడ్...!



నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ నటించిన 'మ్యాడ్ స్క్వేర్' సినిమా రేపు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ తాజాగా హైదరాబాద్‌లో జరిగింది. 'తండేల్' స్టార్ నాగ చైతన్య మ్యాడ్ స్క్వేర్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ముఖ్య అతిథిగా హాజరు అయ్యాడు. తండేల్ సినిమా తర్వాత నాగ చైతన్య పెద్దగా మీడియా ముందు కనిపించలేదు. భార్య శోభితతో కలిసి ఆ మధ్య విదేశాలకు వెళ్లిన నాగ చైతన్య తిరిగి వచ్చి తదుపరి సినిమా పనిలో బిజీగా ఉన్నాడు. కొత్త సినిమా త్వరలో ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ సమయంలో నాగ చైతన్య అనూహ్యంగా సడెన్‌గా మ్యాడ్ స్క్వేర్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కనిపించి సర్‌ప్రైజ్ చేశాడు. ఖ ఎంపురాన్ మ్యాడ్ స్క్వేర్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నాగ చైతన్య మాట్లాడుతూ.. ట్రైలర్ చూశాను, మ్యాడ్ స్క్వేర్ కాదు.. మ్యాడ్ మ్యాక్స్ అన్నట్లు ఉంది. ఈ ప్రీ రిలీజ్ వేడుకలో పాల్గొనడం సంతోషంగా ఉంది. నాకు ఒత్తిడి అనిపించిన ప్రతిసారి మ్యాడ్ సినిమాలోని కామెడీ సీన్స్ చూస్తూ ఉంటాను. ఇలాంటి కామెడీ సినిమాలు ఆరోగ్యానికి మంచిది. మూడ్ సరిగా లేని సమయంలో మ్యాడ్ లాంటి సినిమాలు చూడమని డాక్టర్లు సూచించాలి అనేది నా అభిప్రాయం. ఇలాంటి కామెడీ సినిమాలను చూడటం ద్వారా ఫ్రెండ్స్, ఫ్యామిలీతో సరదాగా గడిపేలా చేస్తాయి. కొత్త ఫ్రెండ్స్‌ను పరిచయం చేస్తాయి. మ్యాడ్ సినిమాతో ఈ ముగ్గురు హీరోలు స్టార్స్ అయ్యారు. ప్రతి ఇంట్లోనూ వీరి పేర్లు గుర్తు పెట్టుకుంటున్నారు. దర్శకుడు కళ్యాణ్‌తో ఒక కథ గురించి కూర్చున్న సమయంలో ఆయన నరేషన్‌కి పడిపడి నవ్వాను. ఆయన ఈ సినిమాను ఎలా తీసి ఉంటాడో ఊహించగలను అన్నాడు. ప్రేమమ్ సినిమాతో నాగవంశీతో నాగ చైతన్య జర్నీ మొదలైంది. అతడి ధైర్యమే అతడిని ఇంత దూరం తీసుకు వచ్చింది. నిర్మాత చినబాబు గారంటే నాకు చాలా ఇష్టం. నిర్మాతగా హారిక మరిన్ని విజయాలను అందుకోవాలని కోరుకుంటున్నాను. ఇప్పటికే మ్యాడ్ స్క్వేర్ సినిమాకు అంచనాలు ఉన్నాయి. తప్పకుండా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే నమ్మకం ఉంది. మ్యాడ్ 2 మాత్రమే కాదు మ్యాడ్ 100 కూడా రావాలని కోరుకుంటున్నాను అని నాగ చైతన్య చిత్ర యూనిట్ సభ్యులకు ఆల్ ది బెస్ట్ చెప్పాడు. బ్లాక్ టీషర్ట్ లో నాగ చైతన్య సింప్లీ సూపర్ లుక్‌తో ఆకట్టుకున్నాడు. చందు మొండేటి దర్శకత్వంలో నాగ చైతన్య నటించిన 'తండేల్' బాక్సాఫీస్ వద్ద వంద కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. చైతూ కెరీర్‌లో మొదటి వంద కోట్ల వసూళ్లు నమోదు చేసిన సినిమా దక్కింది. దాంతో ఆయన తదుపరి సినిమాపై సహజంగానే అంచనాలు భారీగా ఉంటాయి. ఆ అంచనాలకు తగ్గట్లుగా చైతూ తన తదుపరి సినిమాను కార్తీక్ దండు దర్శకత్వంలో చేయబోతున్నాడు. చైతూ కెరీర్‌లో 24వ సినిమాగా రూపొందబోతున్న ఆ సినిమాను త్వరలో ప్రారంభించబోతున్నారు. మరో వైపు నాగ చైతన్య ఒక వెబ్ సిరీస్‌లో నటించేందుకు గాను రెడీ అవుతున్నాడనే వార్తలు వస్తున్నాయి. పూర్తి వివరాలు త్వరలో వెల్లడి అయ్యే అవకాశాలు ఉన్నాయి.




# స్వాతి రెడ్డితో ఆమెకి కలిసి వచ్చేనా..?


'సామజవరగమన' సినిమాతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులను మెప్పించిన ముద్దుగుమ్మ రేబా మోనికా జాన్. ఈ బెంగళూరు ముద్దుగుమ్మ మలయాళ సినీ ఇండస్ట్రీలో దాదాపు పదేళ్ల క్రితమే ఎంట్రీ ఇచ్చింది. అయితే లక్ కలిసి రాకపోవడంతో మెల్ల మెల్లగా సినిమాలు చేస్తూ వస్తుంది. మలయాళం, తమిళ్ సినిమాల్లో నటిస్తూ వస్తున్న ఈ అమ్మడు తెలుగులోనూ ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమా కమర్షియల్‌గా బిగ్ సక్సెస్ కాలేదు. దాంతో రేబా మోనికా టాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఆఫర్లు దక్కించుకోవడంకు కాస్త సమయం పట్టవచ్చు అనుకుంటున్న సమయంలో అనూహ్యంగా మ్యాడ్ స్క్వేర్ లో ఐటెం సాంగ్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. స్వాతి రెడ్డి అంటూ సాగే పాటలో మోనికా నటించింది. ఎంపురాన్ మ్యాడ్ హిట్ కావడంతో మ్యాడ్ స్క్వేర్ సినిమాపై అంచనాలు ఉన్నాయి. పైగా ముగ్గురు హీరోలు ప్రమోషన్ కోసం తెగ కష్టపడ్డారు. రీల్స్, ఫన్నీ వీడియోలు, ఫన్నీ ఇంటర్వ్యూలు ఇలా ఏ ఒక్కటి వదలకుండా మ్యాడ్ స్క్వేర్ సినిమాను ప్రమోట్ చేశారు. ప్రమోషన్స్ ఎక్కువ చేసినప్పటికీ రాబిన్‌హుడ్ నుంచి గట్టి పోటీ ఎదురు అవుతుంది. భీమ్స్ సిసిరిలియో సంగీతం అందించిన స్వాతి రెడ్డి పాటకి పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. ఆ పాటలో రేబా మోనికా కనిపించబోతుంది. హీరోయిన్‌గా టాలీవుడ్‌లో సెటిల్ కావాలని ఆశ పడుతున్న ఈమె ఐటెం సాంగ్ చేసిందేంటి అంటూ కొందరు పెదవి విరిస్తే, కొందరు మాత్రం ఆమె నిర్ణయాన్ని సమర్థిస్తున్నారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో స్వాతి రెడ్డి సాంగ్‌లో నటించడంపై రేబా మోనికా స్పందించింది. మ్యాడ్ హిట్ అయింది కనుక ఈ సినిమాలో భాగం కావాలని అనుకున్నాను. అందుకే కేవలం ఒక్క పాటలో మాత్రమే అయినా కనిపించేందుకు ఓకే చెప్పాను. మ్యాడ్ స్క్వేర్ ప్రత్యేక పాట ఆఫర్ నా వద్దకు వచ్చిన సమయంలో పెద్దగా ఆలోచించలేదు. తెలుగులో హీరోయిన్‌గా సెటిల్ కావాలి అనుకుంటున్న ఈ అమ్మడు ఐటెం సాంగ్‌కి ఓకే చెప్పడం అనేది తప్పుడు నిర్ణయం అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తే, కొందరు మాత్రం ఈమె తీసుకున్న నిర్ణయం వల్ల ఈమె కెరీర్ మారిపోతుందని పాజిటివ్ వ్యాఖ్యలు చేస్తున్న వారు కొందరు. పుష్ప 2 సినిమాలో శ్రీలీల ఐటెం సాంగ్ చేయడంతో పాన్ ఇండియా రేంజ్‌లో గుర్తింపు దక్కించుకుంది. అందుకే సామజవరగమన సినిమాతో పెద్దగా గుర్తింపు సొంతం చేసుకోలేక పోయినా ఈమెకు స్వాతి రెడ్డి గుర్తింపు తెచ్చి పెట్టే అవకాశాలు ఉన్నాయి. మ్యాడ్ స్క్వేర్ సినిమాకి పాజిటివ్ రెస్పాన్స్ వస్తే టాలీవుడ్‌లో సినిమా అవకాశాలు దక్కించుకోవచ్చు. మ్యాడ్ స్క్వేర్ ఫలితంను బట్టి మోనికా ఫ్యూచర్ ఏంటి అనేది తేలిపోనుంది. కనుక ఆమె ప్రస్తుతం మ్యాడ్ స్క్వేర్ సినిమా ఫలితం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తోంది.

# ఖమ్మంలో వేగంగా వీరమల్లు.. ఏప్రిల్ నుంచి జనాల్లోనే!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా జ్యోతి కృష్ణ దర్శకత్వంలో 'హరిహర వీరమల్లు' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ తుది అంకానికి చేరుకుంది. ప్రధానంగా పవన్ కళ్యాణ్ పై నాలుగు రోజుల షూటింగ్ పెండింగ్ ఉంది. పవన్ డేట్లు ఇస్తే వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఎదురు చూస్తు న్నారు. అయితే చివరి షెడ్యూల్ లో భాగంగా ప్రస్తుతం ఖమ్మంలో శర వేగంగా చితరీకరణ జరుగుతుంది. ఈ షూట్ పూర్తయిన వెంటనే మేకర్స్ ప్రచారం పనులు మొదలు పెడతారని సమాచారం. ఇప్పటికే మే 9న రిలీజ్ తేదీగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ లో పవన్ నాలుగు రోజులు డేట్లు ఇస్తే షూటింగ్ సహా అన్ని పనులు పూర్తి మే 9 కల్లా అన్ని పనులు పూర్తి చేస్తారు. అయితే ఆ షూట్ తో సంబంధం లేకుండా ప్రచారం ప్లాన్ చేస్తున్నారు. ఎంపురాన్ పవన్ కళ్యాణ్ కెరీర్ లో ఇదే తొలి పాన్ ఇండియా చిత్రమిది. బహుభాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సహా చెన్నై, బెంగుళూరు, ముంబైలో సినిమాని ప్రత్యేకంగా ప్రమోట్ చేయాలి. ఇంకా అవసరం అనుకుంటే దేశంలో పలు పట్టణాల్లోనూ ప్రచారం చేయాల్సి ఉంటుంది. ఇవన్నీ మే 9 లో పు పూర్తి చేయాలంటే వచ్చే నెల నుంచి ప్రచారం కూడా మొదలు పెట్టాలి. అన్నిచోట్లకు పవన్ వెళ్లే పరిస్థితి ఎలాగూ ఉండదు. హైదరాబాద్ లో నిర్వహించే ప్రీ రిలీజ్ ఈవెంట్ కు మాత్రమే హాజరయ్యే అవకాశం ఉంది. మిగతా అన్ని ప్రాంతాల్లో టీమ్ హీరోయిన్లు ఇతర బృందంతా దగ్గరుండి ప్రచారం చేయించాల్సిందే. స్థానికంగా ఉండే హీరోలను అతిథులగా ఆహ్వానించే అవకాశం ఉంటుంది. మరోవైపు సోషల్ మీడియాలో కూడా ప్రచారం చేయాలి. ఇప్పటికే ఆ టీమ్ ను కూడా అలెర్ట్ చేసినట్లు సమాచారం.






# రష్మిక కష్టానికి ప్రతిఫలం వస్తుందా ?

సౌత్ సినిమాలు, బాలీవుడ్ సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ విజయాలను సొంతం చేసుకున్న రష్మిక మందన్న రంజాన్ సందర్భంగా 'సికిందర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ హీరోగా నటించిన సికిందర్ సినిమాకు తమిళ్ స్టార్ దర్శకుడు మురుగదాస్ దర్శకత్వం వహించిన విషయం తెల్సిందే. సినిమాకు ఇప్పటి వరకు పెద్దగా బజ్ క్రియేట్ కాలేదు. కానీ రష్మిక నటించింది అనే ఒకే ఒక్క కారణం వల్ల చాలా మంది సినిమాపై పాజిటివ్‌గా ఉన్నారు. సల్మాన్ ఖాన్ గతంలో ఎప్పుడు లేని విధంగా తీవ్రమైన ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాడు. రష్మిక సెంటిమెంట్ కారణంగా సల్మాన్‌కి హిట్ పడే అవకాశాలు ఉన్నాయని ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు. ఎంపురాన్ యానిమల్, పుష్ప 2, ఛావా సినిమాలతో రష్మిక బాక్సాఫీస్ వద్ద చేసిన హంగామా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు, మూడు సినిమాలతో దాదాపు రూ.3300 కోట్ల వసూళ్లను తన ఖాతాలో కేవలం ఏడాదిన్నర లోపే సొంతం చేసుకుంది. మూడు సినిమాల్లోనూ పవర్ ఫుల్ భార్య పాత్రలో కనిపించింది. ముఖ్యంగా ఛావా సినిమాలో నటనతో మెప్పించింది అంటూ విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. ఛావా సినిమా జోరు ఇంకా కంటిన్యూ అవుతూనే ఉంది. ఇలాంటి సమయంలో రాబోతున్న సికిందర్ సినిమాతో రష్మిక తన సక్సెస్ జర్నీని కంటిన్యూ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఛావా సినిమా ప్రమోషన్‌లో రష్మిక కుంటుకుంటూ వచ్చిన విషయం తెల్సిందే. కాలికి అయిన గాయంను లక్ష్య పెట్టకుండా ఛావా ప్రమోషన్స్‌లో పాల్గొంది. ఈ ఏడాది ఆరంభంలో రష్మిక జిమ్‌లో వర్కౌట్లు చేస్తున్న సమయంలో కాలికి గాయం అయింది. దాంతో కొన్ని రోజుల పాటు రష్మిక కనీసం నడవలేక పోయింది. ఛావా సినిమా ప్రమోషన్స్‌కి తన అవసరం ఉండటంతో రష్మిక స్టాండ్ పట్టుకుని స్టేజ్ మీద కనిపించింది. ఛావా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకున్న తర్వాత కూడా రష్మిక స్టాండ్‌తోనే కనిపించింది. ప్రమోషన్స్‌లో పూర్తిగా స్టాండ్‌తోనే లేదంటే ఎవరైనా హెల్ప్‌తో పాల్గొంది.



సల్మాన్ ఖాన్‌తో సికిందర్ ప్రమోషన్స్‌లోనూ రష్మిక కాలి గాయంతోనే ఇబ్బంది పడుతూ ప్రమోషన్‌లో పాల్గొంది. రష్మిక పూర్తి స్థాయిలో సొంతంగా నడవలేక పోతుంది. ఇంకా కుంటుకుంటూనే నడుస్తున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి.ఇటీవల ఒక చిట్‌చాట్‌లో రష్మిక తన కాలి గాయం గురించి స్పందించింది. కాలు గాయం ఇప్పుడిప్పుడే తగ్గుతుంది. పూర్తిగా తగ్గడానికి 9 నెలల సమయం పడుతుందని అన్నారు. అయితే అప్పటి వరకు వెయిట్ చేయాలని అనుకోలేదు. మెల్ల మెల్లగా వర్క్‌లో బిజీ అవుతున్నాను. జాగ్రత్తగా కాలుపై ఎక్కువగా ఒత్తిడి లేకుండా జాగ్రత్తగా షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు రష్మిక చెప్పుకొచ్చింది. సికిందర్ సినిమా విడుదల తర్వాత రష్మిక కుబేర, ది గర్ల్ ఫ్రెండ్, రెయిన్ బో సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**